ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 22 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 263 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెన్ఫిట్ షో లకు ఇక మంగళం

స్పష్టం చేసిన రేవంత్



# మానవత్వం లేదా ?

- -హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖులు..
- -హీరో, నిర్మాత.. ఎవరూ పిల్లాడి దగ్గరకు పోలేదు
- -పోలీసులు రావద్దని చెప్పినా థియేటర్‌కు హీరో
- -అభిమానులు తోసుకొచ్చారు.. బాడీ గార్డ్స్ నెట్టారు
- -తొక్కిసలాటలో మహిళ మృతి.. కోమాలో బాలుడు
- -అయినా థియేటర్ నుంచి వెళ్లేందుకు హీరో ససేమిరా
- -అరెస్టు చేస్తామని హెచ్చరించి డీసీపీ పంపించారు
- -మానవత్వం లేని ఇలాంటి వాళ్లను అరెస్టు చేస్తే..
- -నీచమైన భాషతో ప్రభుత్వాన్ని బద్నాం చేసే యత్నం
- -పదేళ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తి
- -సోషల్ మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారు
- -ప్రాణాలు పోయినా ఏమీ అనొద్దనడం న్యాయమా?
- -సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి..
- -ప్రాణాలు పోతే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- -సినీ పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**
"ఒక్కపూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖులంతా క్యూ కట్టారు. ఆయనకు ప్రమాదం జరిగిందా? ఏమైనా జబ్బు పడ్డారా? హీరోను పరామర్శించేందుకు క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు!? సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళ చనిపోతే 11వ రోజు వరకు హీరో, నిర్మాత ఎవరూ వారిని పరామర్శించలేదు. కనీసం ఆస్పత్రిలో ఉన్న ఆ పిల్లాడి దగ్గరకు పోలేదు. ఇది ఏ రకమైన మానవత్వం!?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కనీసం వారిని పరామర్శించాలన్న మానవత్వం కూడా సినిమా పరిశ్రమకు లేదా!? అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు పోయే సంఘటనలు జరుగుతాయంటే సినీ పరిశ్రమకు ప్రత్యేక రాయితీలు కల్పించబోమని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని తమ సర్కారు వదిలిపెట్టబోదని తేల్చి చెప్పారు.



## అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం




**హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కీసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది.

ఎనిమిది బిల్లులకు ఆమోదం..
తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు


# నా పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు..

## సీఎం సీరియస్ అవ్వడంపై స్పందించిన అల్లు అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**
అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ రిలీజ్ కు ఒక్కరోజు ముందు ప్రీమియర్స్ వేశారు. ఈ క్రమంలో సంధ్య థియేటర్ కు అల్లు అర్జున్ సినిమా చూసేందుకు వెళ్లారు. ఆ క్రమంలో ఆయనను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. అలాగే అల్లు అర్జున్ సెక్యూరిటీ అభిమానులను తోసెయ్యడంతో తొక్కిసలాట జరిగింది. ఈఘటనలో ఓ మహిళ మృతి చెందగా.. ఓ బాలుడికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రస్తుతం ఆ బాలుడు హాస్పటల్ లో




# మూడు కోట్ల విలువ చేసే డ్రగ్స్ పట్టివేత



# కారుపై పడ్డ కంటెయినర్

బెంగళూరు శివారులో
ఘోర రోడ్డు ప్రమాదం
ఇద్దరు పిల్లలు సహా
ఆరుగురి దుర్మరణం
మృతులంతా ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ
సీఈఓ కుటుంబ సభ్యులు





# క్రిస్టియన్లకు సర్కారులో సముచిత స్థానం

**అన్ని మతాలకు సమాన ఆదరణ**
**చిచ్చుపెడితే సహించేది లేదు.. చర్చిల అభివృద్ధికి ప్రాధాన్యం**
**క్రిస్మస్ ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

**హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**
క్రైస్తవ సమాజానికి తెలంగాణ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ కమిటీలోలనూ ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. లాల్ బహదూర్ స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా





## కాళేశ్వరం కమిషన్ గడువు 2 నెలలు పొడిగింపు

నెలాఖరు లేదా జనవరిలో తదుపరి విచారణ

## శ్రీతేజ్ కుటుంబానికి భారీ ఆర్థికసాయం

ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..



# మానవత్వం లేదా ?

సం?ధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ కోరారు. దాంతో, సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఈ ఘటనపై విపక్షాలు, సినీ ఇండస్ట్రీ వ్యవహరించిన తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఈనెల 4న పుష్ప-2 సినిమా విడుదలవుతుందని, ఆ రోజు చిత్ర యూనిట్ సభ్యులు, హీరో, హీరోయిన్ వస్తున్నారని, బందోబస్తు కావాలంటూ ఈనెల 2న సంధ్య థియేటర్ యాజమాన్యం చిక్కడపల్లి పోలీసు స్టేషన్లో దరఖాస్తు పెట్టుకుంది. దాంతో, ఆ థియేటర్ పరిసరాల్లో పది వరకు సినిమా హాళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయని, ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటేనని, సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టమని, బందోబస్తు ఇవ్వడం కుదరదని మూడో తేదీనే చిక్కడపల్లి పోలీసులు రాతపూర్వకంగా జవాబిచ్చారు. దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు అందులో చెప్పారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్‌కు వెళ్లారు.

కేవలం సినిమా చూసి వెళ్లిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ, ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచే కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో, పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి అభిమానులు ఒక్కసారిగా థియేటర్ వైపు వచ్చారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపేందుకు గేట్లు తెరిచారు. దాంతో ఆయన్ను చూసేందుకు అభిమానులంతా ఒక్కసారిగా లోపలికి తోసుకుంటూ వచ్చారు. వారిని నిలువరించేందుకు హీరో ప్రైవేటు సెక్యూరిటీ, బాడీ గార్డ్స్ గట్టిగా వెనక్కు నెట్టారు. అది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోయారు. ఆమె కుమారుడికి ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. కోమాలోకి వెళ్లాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది. హీరో థియేటర్ లోపల ఉండడంతో అక్కడ కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని సంధ్య థియేటర్ యాజమాన్యానికి చెప్పి, హీరోను అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారు. అయినా, వారు వినలేదు.

సరికదా బాడీ గార్డ్‌లు పోలీసులను నిలువరించారు. పరిస్థితి చేజారే ప్రమాదం ఉందని గుర్తించి ఏసీపీ రంగంలోకి దిగారు. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఒకరు చనిపోయారని, మరొకరు ఆస్పత్రి పాలయ్యారని హీరోకు ఏసీపీ వివరించారు. తక్షణమే థియేటర్ నుంచి వెళ్లిపోవాలని సూచించారు. అయినా.. సినిమా మొత్తం అయిపోయిన తర్వాతే వెళ్తానని అంటూ బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి ఇక్కడి నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు. థియేటర్ నుంచి వెళ్లేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు” అని వివరించారు. ఈ నేపథ్యంలోనే హీరోపై, యాజమాన్యంపై పోలీసులు కేసు పెట్టారని, తర్వాత హీరో ఇంటికి వెళ్లినప్పుడు కూడా దురుసుగా ప్రవర్తించాడని, బాధ్యతారహితంగా సమాధానాలు ఇచ్చాడని, అందుకే పోలీసులు వారి విధి నిర్వహించారని వివరించారు.

కేటీఆర్‌ది పైశాచికత్వం

ఒకరి మృతికి కారణమైన వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళితే.. కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “రేవతి భర్త చిరుద్యోగి. నెలకు రూ.30 వేలే జీతం. అయినా.. తన కొడుకు ఆ హీరో అభిమాని అని తనయుడి కోసం ఒక్కో టికెట్ రూ.3 వేల చొప్పున రూ.12 వేలు పెట్టి కొన్నారు. హీరోపై అభిమానంతో అంత డబ్బు వెచ్చించారు. థియేటర్‌లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాడిని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తప్పు పట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూశారు. సోషల్ మీడియాలోనూ, యూట్యూబ్ చానెల్స్‌లోనూ ఎంతో నీచమైన భాష వాడారు” అని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమాలు చేశామని చెప్పుకొనే వాళ్లు, పదేళ్లు మంత్రిగా పనిజేసిన వ్యక్తులు సోషల్ మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో సినిమా షూటింగులు ఆపి.. వీళ్లంతా దాడులు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు ఆ హీరో వాళ్లకు భగవత్‌స్వరూపుడు అయ్యాడని ఎద్దేవా చేశారు.

హీరోను ఒక్కరోజు అరెస్టు చేయగానే హైకోర్టులో స్పెషల్ పిటిషన్, లంచ్ మోషన్ వేశారని, బెయిల్‌పై వచ్చేలా చేశారని వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి తమ ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చిందని, ప్రాణాలు బలి తీసుకున్నా వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయమని సీఎం ప్రశ్నించారు. ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్ హత్యలు చేసినా వాళ్లను విచారించవద్దని మీరు చట్టం చేస్తే తాము అమలు చేస్తామని ఎద్దేవా చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై బరాబర్ కేసులు పెట్టి విచారించాల్సిందేనని స్పష్టం చేశారు. తన తమ్ముడికే కేసుల నుంచి మినహాయింపు ఉండబోదన్నారు. “సినీ ప్రముఖులకు ఒక విషయం స్పష్టంగా చెబుతున్నా. అమానవీయ ఘటనలను ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగులకు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం మా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. నేను కుర్చీలో ఉన్నంత వరకూ ఇలాంటి ఘటనలను ఉపేక్షించను. ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవు. తెలంగాణ ప్రజల ప్రాణాలు కాపాడడమే నా బాధ్యత. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినీ ఈ ప్రభుత్వం వదిలి పెట్టదు” అని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఆ పిల్లాడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

రూ.25 లక్షల ఆర్థికసాయం ప్రకటించిన సర్కారు

సంధ్య థియేటర్ ఘటనలో చనిపోయిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇక నుంచి సినిమా విడుదలకు ముందు రోజు ఎటువంటి బెనిఫిట్ షోలు ఉండబోవని తేల్చి చెప్పారు. టికెట్ల రేట్లు పెంచేందుకు కూడా అనుమతి ఇవ్వబోమన్నారు. బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని కూడా అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

## మూడు కోట్ల విలువ చేసే

# డ్రగ్స్ పట్టివేత

**సంగారెడ్డి పోలీసులు, న్యాబ్ జాయింట్ ఆపరేషన్**

**పటాన్ చెరులోని గోడౌన్ పై దాడి**

**కిలో ఎంఎడిఎ డ్రగ్స్ స్వాధీనం**

**ఇద్దరు అరెస్ట్..మరికొందరి కోసం గాలింపు**

**సంగారెడ్డి, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**

నూతన సంవత్సర వేడుకల్లో విక్రయించడానికి డ్రగ్స్ తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. నమ్మదగిన సమాచారం మేరకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులతో పాటు పటాన్ చెరు పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ ముఠాను పట్టుకున్నారు.

పటాన్ పోలీస్ స్టేషన్ లో సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, నార్కోటిక్ బ్యూరో ఎస్పీ చైతన్య లు ఇవాళ నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు.. ఢిల్లీ, ముంబై నుంచి హైదరాబాద్ న్యూ ఇయర్ వేడుకల కోసం పెద్ద ఎత్తున డ్రగ్స్ ను తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో స్థానిక పోలీసులకు, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ లో నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా.. అదుపులోకి తీసుకొని విచారించారు.

మహారాష్ట్ర రాజధాని ముంబైకి చెందిన అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబే అనే ఇద్దరు వ్యక్తులు.. నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లోని కస్టమర్లకు విక్రయించేందుకు హైదరాబాద్ కు చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి కోసం వెయ్యి గ్రాముల నిషేధిత ఏండీఏంఏ డ్రగ్స్ ను తీసుకొని వచ్చినట్లు తెలిపారు. దీనిని ఢిల్లీలో ఉంటున్న జిమ్మీ, జిన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు విచారణలో తెలిపారన్నారు. ఢిల్లీలో గ్రామును వేయి రూపాయలకు కొనుగోలు చేసి.. హైదరాబాదులో రూ.4 వేల నుంచి 5 వేలకు విక్రయిస్తున్నారని తెలిపారు.

వీరితో పాటు ముంబైకి చెందిన రాయిస్ ఖాన్ అనే వ్యక్తి సైతం నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు నేరస్తుల ద్వారా తెలిసిందని ఎస్పీ రూపేష్ తెలిపారు. జారీడ్రగ్స్ పెడ్లర్ల నుంచి డ్రగ్స్ ను కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారులను సైతం గుర్తించడం జరిగిందని, త్వరలోనే విచారించి వారిపై సైతం చర్యలు తీసుకుంటామన్నారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ బహిరంగ మార్కెట్లో రూ.మూడు కోట్ల రూపాయలపైన ఉంటుందని తెలిపారు.

# నా పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు..

చికిత్స పొందుతున్నాడు. కాగా ఈ ఘటనపై తెలంగాణ సర్కార్ సీరియస్ అయ్యింది. థియేటర్ యాజమాన్యంతో పాటు అల్లు అర్జున్ పై కూడా కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్ ను అరెస్ట్ కూడా చేశారు.

తాజాగా అసెంబ్లీలో సంధ్య థియేటర్ ఘటన పై రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు అల్లు అర్జున్ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు.. “జరిగిన ఘటన ఒక ప్రమాదం.. ఇందులో ఎవరి తప్పు లేదు. హాస్పటల్ లో ఉన్న బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా.. ఆ ఫ్యామిలీకి జరిగిన దానికి నేను చాలా బాధపడుతున్నా.. థియేటర్ నాకు ఓ టెంపుల్ లాంటిది. అభిమానులకు ఏదైనా అయితే ముందు నేనే బాధపడతాను అన్నారు. బయట చేస్తుందంతా అసత్య ప్రచారం. ఈ ఘటన జరగడంతో నేను ఎక్కడికి వెళ్లలేకపోతున్నాను. నేను నా సినిమా థియేటర్ లో చూడలేకపోతున్నాను. ఇంట్లో ఒక్కడినే కూర్చొని 15 రోజుల నుంచి బాధపడుతున్నాను.

నా క్యారెక్టర్ గురించి మాట్లాడుతున్నారు. నేను తెలుగు సినిమా స్థాయి పెంచడానికి సినిమా చేశా.. నా క్యారెక్టర్ గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. సినిమా థియేటర్ లో చూస్తేనే తెలుస్తుంది. మూడేళ్లు కష్టపడ్డాను. థియేటర్ లో చూస్తేనే నేను ఏం చేశానో తెలుస్తుంది. నా మీద వస్తున్నావని అవాస్తవం. అక్కడ రోడ్ షో ఏం చేయలేదు. జనం ఎక్కువైతే నా కారు ఆగిపోయింది. నేను కనిపిస్తేనే జనం జరుగుతారు అని నేను బయటకు వచ్చాను. ఫ్యాన్స్ కు నేను చెప్తేనే వింటారు అందుకే బయటకు వచ్చి అందరిని వెళ్ళమని చెప్పా.. థియేటర్ లో నేను సినిమా చూస్తున్నప్పుడు నన్ను ఏ పోలీసులు కలవలేదు. నా మ్యానేజర్స్ చెప్తే నేను అక్కడి నుంచి వెళ్ళిపోయాను. నాకు అక్కడ జరిగింది తెలియదు. తర్వాత రోజు నాకు తెలిసింది. నా పిల్లలు కూడా అక్కడ ఉన్నారు. నా పిల్లలను వదిలేసి నేను ఎలా వెళ్తాను. నాకు తెలిసిన వెంటనే బన్నీ వాసును పంపించా.. నేను కూడా వస్తా అని చెప్పా.. కానీ అప్పటికే నా మీద వాళ్లు కేసు ఫైల్ చేశారు అని చెప్పారు.. అప్పటికీ నేను వెళ్తాను అన్నాను.. కానీ నా లాయర్లు వద్దు అని అన్ను ఆపేశారు. లేకపోతే నా ఫ్యాన్స్ ను కలవకుండా ఉండగలనా..? నేను షాక్ లో ఉన్నాను. ఇప్పుడు కూడా నేను షాక్ లోనే ఉన్నాను. సినిమా సెలబ్రేషన్స్ మొత్తం ఆపేశాం.. ఆతర్వాత ఓ వీడియో పెట్టాను. నేను ఎప్పటికప్పుడు ఆ బాబు గురించి తెలుసుకుంటూనే ఉన్నాను.

## శ్రీతేజ్ కుటుంబానికి భారీ

# ఆర్థికసాయం

**హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**

సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.25 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. అసెంబ్లీ సాక్షిగా తన కుమారుడు ప్రతీక్ ఫౌండేషన్ పేరు మీద రూ.25 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఇవ్వనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలియజేశారు. మరికాసేపట్లో ఆస్పత్రికి వెళ్లి బాలుడి తండ్రికి చెక్కు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి మంత్రి తెలుకోనున్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పనున్నారు.

సీఎం ఆగ్రహం..

కాగా, సంధ్యా థియేటర్ ఘటనపై తెలంగాణ అసెంబ్లీలో నేడు సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ముఖ్యమంత్రి మండిపడ్డారు. నటుడు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ఒక్కరోజు జైలుకు వెళ్లినందుకే సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు పెద్దఎత్తున వెళ్లి పరామర్శించారని సీఎం ఆగ్రహించారు. కానీ తొక్కిసలాటలో గాయపడి మృతిచెందిన రేవతి కుటుంబాన్ని ఇంతవరకూ ఏ నేతా పరామర్శించలేదని సీఎం మండిపడ్డారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఇప్పటికీ ప్రాణాలతో పోరాడుతున్నాడని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

అల్లు అర్జున్‌ను అరెస్టు చేస్తే విమర్శలు చేసిన వారంతా బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ సందర్భంగా సినిమా ఇండస్ట్రీకి సీఎం మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్‌షోలు ఉండవని స్పష్టం చేశారు. తాను సీఎంగా ఉన్నంత కాలం అనుమతి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం సినిమా వాళ్ల ఆటలు సాగనివ్వనని హెచ్చరించారు. సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకోవాలని, అంతేకాని మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకోమని మండిపడ్డారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడంతో కొన్ని రాజకీయ పార్టీల నేతలు తనపై అనేక ఆరోపణలు చేశారని సీఎం మండిపడ్డారు. వారంతా పైశాచికత్వం ప్రదర్శించారని ఆగ్రహించారు.

## కాళేశ్వరం కమిషన్ గడువు

# 2 నెలలు పొడిగింపు

**హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**

కాళేశ్వరం బ్యారేజీలపై విచారణ కోసం వేసిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువు మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటిదాకా కమిషన్‌కు ఇచ్చిన గడువు ఈ నెల 31వ తేదీతో ముగియనుంది. అయితే కమిషన్ విచారణ కీలక దశలో ఉండటం... రానున్న జనవరిలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ లను కమిషన్ విచారించే అవకాశాలున్నాయి. ఇక కంప్ట్రోల్లర్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్) ప్రతినిధులతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా క్రాస్ ఎగ్జామినేషన్ చేయనుంది. మరోవైపు ఈ దఫా విచారణ ముగించుకొని శనివారం జస్టిస్ పినాకి చంద్రఘోష్ కోల్‌కతాకు తిరిగి వెళ్లిపోయారు. ఈ నెలాఖరున క్రిస్మస్ సెలవుల అనంతరం లేదా జనవరి తొలి వారంలో హైదరాబాద్‌కు వచ్చే అవకాశం ఉంది. ఇక తాజా గడువుతో 2025 ఫిబ్రవరి 28వ తేదీలోగా నివేదిక అందించాలని ప్రభుత్వం కోరింది. ఈమేరకు నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా శనివారం ఉత్తర్వులు ఇచ్చారు.



## అసెంబ్లీలో కీలక బిల్లులకు

# ఆమోదం

అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూ భారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్‌ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

## బెన్ఫిట్ షో లకు ఇక మంగళం



**హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్):**

తాను సిఎంగా ఉన్నంతకాలం తెలంగాణాలోని థియేటర్లలో టిక్కెట్ల పెంపు, బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. అసెంబ్లీలో నేడు ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. ఈనెల 4న ఆర్టీసీ క్రాస్ రోడ్లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నాడు. అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు.

ఈ అంశంపై సీఎం స్పందించిన ముఖ్యమంత్రి సంధ్య థియేటర్కు వెళ్లేందుకు ఉన్నది ఒక్కటే దారి.. రావొద్దని పోలీసులు చెప్పినా లెక్క చేయకుండా అల్లు అర్జున్ వచ్చారని అన్నారు.. . ఈ వ్యవహారం ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉన్నందున పెద్దగా మాట్లాడటం సరైంది కాదన్నారు. ఇలా చేస్తే దర్యాప్తు అధికారి ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఈ నెల రెండో తేదిన చిక్కడపల్లి పీఎస్ లో సంధ్య థియేటర్ యాజమాన్యం దరఖాస్తు చేసిందని,. ఈ నెల 4న పుష్ప 2 సినిమా విడుదలవుతుందని అందులో పేర్కొన్నారని చెప్పారు. . ఆ రోజు ఈ చిత్రంలో నటించిన హీరో, హెూరోయిన్, ప్రొడ్యూసర్ మరికొంత మంది సంధ్య థియేటర్కు వస్తున్నారని, . బందోబస్తు కావాలని దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. దీనిపై . మరుసటి రోజు చిక్కడపల్లి సీఐ సంధ్య థియేటర్ యామమాన్యానికి లిఖితపూర్వక సమాధానం పంపించారని రేవంత్ తెలిపారు.

సంధ్య థియేటర్ పరిసరాల్లో రెస్టారంట్లు, ఇతర థియేటర్లు ఉన్నాయని,. థియేటరు ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటే ఉందని. సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టంగా మారుతుంది ఆ పోలీసులు ఆ లేఖలో పేర్కొన్నారు.. దీంతో సెక్యూరిటీ ఇవ్వడం సాధ్యం కాదని అంటూ హీరో, హీరోయిన్, ప్రొడ్యూసర్ ఎవరైనా థియేటర్కు రావడానికి అనుమతి ఇవ్వలేమని,. మీరు పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరిస్తున్నాం అని పోలీసులు లిఖితపూర్వకంగా స్పష్టం చేశారని సభలో సిఎం వెల్లడించారు.

పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ పుష్పని చిత్రం ప్రీమియర్ షో రోజున అల్లు అర్జున్ థియేటర్ వద్దకు వచ్చారన్నారు.. తన కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుతూ సంధ్య థియేటర్ వద్దకు వచ్చారని,. ఆ సమయంలో తమ అభిమాన నటుడిని చూడాలని చుట్టుపక్కల ఉన్న థియేటర్లలోని అభిమానులందరూ ఇక్కడికే వచ్చారని పేర్కొన్నారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపించేందుకు గేటు తెరవడంతో ఒక్కసారి వందల సంఖ్యలో అభిమానులందరూ థియేటర్ లోపలికి వచ్చేందుకు ప్రయత్నించిన క్రమంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోయారన్నారు. . తోపులాటలో ఆమె కుమారుడికి బ్రెయిన్ డ్యామేజ్ అయిందని, . ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.. మనిషి ప్రాణాలు పోవడం కారణమైన వారిని ఇప్పటికే అరెస్ట్ చేశామని, ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది” అని సీఎం వివరించారు. ఈ ఘటన తర్వాత ఇకపై కొత్త సినిమాలకు టిక్కెట్ పెంపు,అదనపు షోలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించినట్లు చెప్పారు..

ఆ హీరోకి కన్ను పోయిందా.. కాలుపోయందా..

అల్లు అర్జున్ ర్యాలీగా వెళ్లడం వల్లే తొక్కిసలాట జరిగిందని రేవంత్ చెప్పారు. 20 రోజులుగా ఆసుపత్రిలో చిన్నారి కోమాలో ఉంటే ఇంత వరకు ఒక్క సినీ ప్రముఖుడు కూడా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించలేదని రేవంత్ విమర్శించారు. అల్లు అర్జున్ కు కన్ను పోయిందా? కాలు పోయిందా? ఎందుకు అందరూ ఆయన దగ్గరకు వెళ్లి ఓదారుస్తున్నారని మండిపడ్డారు. ఒక సినీ నటుడిని అరెస్ట్ చేస్తే ఇంతర రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కారుపై పడ్డ కంటెయినర్

బెంగళూరు, డిసెంబరు 21(అక్షరం న్యూస్): బెంగళూరు శివారులో రోడ్డుపై వెళుతున్న కారుపై ఎదురుగా వస్తూ అదుపుతప్పిన కంటెయినర్ పడటంతో ఓ కుటుంబంలోని మొత్తం ఆరుగురు అక్కడికక్కడే కన్నుమూశారు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో జరిగింది. ముందు వెళుతున్న కారు ఒక్కసారిగా ఆగడంతో దాన్ని తప్పించబోయిన కంటెయినర్.. డివైడర్ ఎక్కి పక్కరోడ్డుపైకి వెళ్లింది. ఎదురుగా వస్తున్న మరో కంటెయినర్‌ను తప్పించే క్రమంలో అది అటుగా వస్తున్న కారుపై పడింది. దీంతో కారులో ఉన్న ఐఏఎసటీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ కంపెనీ సీఈఓ చంద్ర యాగపగోళ్ (48), ఆయన భార్య గౌరాబాయి (42), కుమారుడు ధ్యాన్ (16), కూతుళ్లు దీక్ష (12), ఆర్య(8), సోదరుడి భార్య (36) మృతి చెందారు. మహారాష్ట్రలోని సాంగ్లి జిల్లా మొరబగి గ్రామానికి చెందిన చంద్ర యాగపగోళ్ బెంగళూరు హెచ్‌ఎసఆర్ లే అవుట్‌లో నివాసం ఉంటున్నారు.

## క్రిస్టియన్లకు సర్కారులో

# సముచిత స్థానం

ముందుగా చిన్నారులకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజంలోని దళిత క్రిస్టియన్ల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో సహ ప్రతి ప్రభుత్వ పథకంలో మీ వాటా-మీ కోటా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీలో చురుకైన క్రిస్టియన్ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని సభకు హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సూచించారు. విద్యా,వైద్య రంగాల్లో క్రిస్టియన్ సంస్థలు చేస్తున్న సేవలను గుర్తు చేశారు.

సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ మొదలవుతుందని, ఇందులో నిరుపేద దళితులు, దళిత క్రిస్టియన్లకు లబ్ధి కలుగుతుందని చెప్పారు. సర్వమతాలు సమానంగా ఉండాలని తాను కోరుకుంటానని, ఏ మతాన్ని ఆచరించినా, విశ్వసించినా పూర్తి రక్షణ కల్పిస్తామని ప్రకటించారు. మతాల మధ్య చిచ్చు రేపితే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణలోని చారిత్రాత్మక చర్చిల అభివృద్ధి పునర్మిణానికి తగినంత నిధులు కేటాయిస్తామని అన్నారు. డిసెంబర్ నెల ‘మిరాకిల్ మంత్’ అని, ఏసు ప్రభువు జన్మించిన మాసం, సోనియా గాంధీ పుట్టిన నెల, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన నెల అని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ

## అమలు కై నిరవధిక సమ్మె నిరసన ర్యాలీ..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం నుండి జడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీనీ నిర్వహించారు . అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగసంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝూన్సీ సౌజన్య మాట్లాడుతూ టీ తాగే లోపు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఒక్క సంతకంతో వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీ కప్పులు చేతుల పట్టుకొని నినాదాలు చేశారు . సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేపట్టిన నుండి ఈరోజు వరకు ఇద్దరు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు . తక్షణమే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు . ఈ నిరసన ర్యాలీ లో లో పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ , కిషన్ నాయక్ పూర్తి మద్దతు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాస్వామి , అడిషనల్ జనరల్ సెక్రటరీ అనిల్ , ఉపాధ్యక్షులు సాంబశివరావు , ఇస్మాయిల్ , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ నిర్మల , జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి , కోశాధికారి రాణి , కార్యదర్శులు కృష్ణ ప్రసాద్ , సురేష్ , భగవాన్ తదితరులు పాల్గొన్నారు .





## బాన్సువాడ పట్టణంలో నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**మద్నూర్ /డిసెంబర్ 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఆయా కాలనీలలో అంగన్వాడీ కేంద్రాలు లేక పట్టణ గర్భిని స్త్రీలు , బాలింతలు, చిన్న పిల్లలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని పట్టణ యువకులు బాన్సు వాడ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగిందని మాజీ వార్డుమెంబర్ అక్బర్ తెలిపారు. శనివారం రోజున సబ్ కలెక్టర్ కిరణ్మయి కు ఆయా కాలనీ కి చెందిన యువకులు అంగన్వాడీ కేంద్రాల సెంటర్లు పెంచాలని కోరారు. యువ నాయకుడు అక్బర్ మాట్లాడుతూ బాన్సు వాడ పట్టణంలోని మేస్త్రి గల్లీ, టీచర్ కాలనీ, మదీనా కాలనీ, బీడీ వర్కస్ కాలనీ, కోటగల్లి, ఇస్లాం పూర, బండపల్లి వాసులు తమకు అంగన్వాడీ కేంద్ర సౌకర్యాలు లేక బాలింతలు, గర్భిని స్త్రీలకు అనేక ఇబ్బందులు కలుగటం జరుగుతుందని తెలిపారు. బాలింతలకు, గర్భిని స్త్రీలకు అవగాహన లేకపోవడం తో వారు పౌష్టిక ఆహారం తో పాటు అనారోగ్య సమస్యలతో పుట్టబోయే పిల్లల ఆరోగ్యాలు కూడా సరిగా లేకపోవడం జరుగుతుందని తెలిపారు. బాన్సు వాడ పట్టణంలో మొత్తం 9 అంగన్వాడీ కేంద్రాలతో పట్టణ ప్రాంత గర్భిని, బాలింతలకు సౌకర్యాలు కలుగటం జరుగుతుంది. ఒక వైపు గణనీయంగా పట్టణ అభివృద్ధి, పట్టణ ప్రజల జనాభా పెరుగుదల తో ఉన్నటువంటి అరకొర అంగన్వాడీ కేంద్రాలతో సౌకర్యాలు కలుగకపోవడం, మరో వైపు కాలనీలు వైశాల్యలతో జనాభా పెరుగుదల తో ఆయా కాలనీలలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలకు బాలింతలు, గర్భిని స్త్రీలు, చిన్న పిల్లలు దూర ప్రాంత అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లలేక రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టిక ఆహారం, చిన్న పిల్లల ఎదుగుదల , బేసిక్ విద్యకు చిన్న పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లలేక పోవడం జరుగుతుందని తెలిపారు. బాలింతలు గర్భిని స్త్రీలు దూర ప్రాంత అంగన్వాడీ కేంద్రాలు ఉండటం తో అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లకుండా పోవడం జరుగుతుందని తెలిపారు. కావున పట్టణ జనాభా దృష్టిలో పెట్టుకొని మరో 10 అంగన్వాడీ నూతన కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కోరారు. యువకుల యొక్క విన్నపని పట్టణ సబ్ కలెక్టర్ కిరణ్మయి జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్ర అధికారుల దృష్టికి తీసుకోవెల్లి పట్టణంలో నూతన సబ్ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసి బాలింతలు, గర్భిని స్త్రీలు, అంగన్వాడీ కు వెళ్లే చిన్న పిల్లలకు సౌకర్యాలు కల్పించి పట్టణ ప్రజల యొక్క సమస్యను పరిష్కరించాలని కోరారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి పట్టణ ఆయా కాలనిల యొక్క యువకుల యొక్క ప్రధానమైన విన్నపానీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకోవెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ ఖాదర్, రహీం, అంబర్ సింగ్ (యస్. టి. జిల్లా కార్డినేటర్ ), ఇర్ఫాన్ ఖురేషి, అక్రమ్, పటేల్ పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పారా క్రికెట్ పోటీలకు వెల్ది యువకుడి ఎంపిక

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) డిసెంబరు 21:**

రాష్ట్ర స్థాయి పారా (వికలాంగుల) క్రికెట్ పోటీలకు జనగామ జిల్లా రఘునాదపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన యెంగలి నాగేష్ ఎంపికయ్యారు. రెండు కాళ్ళ పని చేయకపోయిన మనిషి తలుచుకుంటేఏదైనా సాదించగలుగుతాడని నాగేష్ నిరూపించాడు. జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పారా క్రికెట్ పోటీల్లో నాగేష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం దక్కించుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎ పికయ్యాడు. జిల్లాలో ఉత్తమ పారా క్రికెటర్ గా బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన యెంగలీ నాగేష్ మండల ప్రజలు అభినందించారు



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 21 అక్షరం న్యూస్:**

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఊషన్నపల్లిలోని ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉదయాన్నే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాలకు వచ్చి, వారికి నిర్దేశించిన పాఠాలను చక్కగా బోధించారు. ఎల్కేజీ నుంచి ఆరు తరగతులకు సంబంధించిన తెలుగు, ఆంగ్లం, గణితం, పరికరాల విజ్ఞాన సబ్జెక్టులను చక్కగా బోధించారు. పిల్లలు పాఠ్యాంశాలను బోధిస్తుండగా, హెచ్ఎం ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ లు పర్యవేక్షించారు. తాము ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా వ్యవహరించామనే ఆనందంతో పాఠశాల పిల్లలు ఎగిరి గంతులేశారు. భవిష్యత్తులో బాగా చదువుకుని పెరిగి, పెద్దయ్యాక టీచర్ల మవుతామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. స్వయంపాలన కార్యక్రమానికి ముందు పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. తరువాత పిల్లలు తయారుచేసిన గణితం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) ప్రదర్శించారు. మధ్యాహ్నం భోజన విరమానంతరం పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్లిన పి. మల్లేష్ అనే టీచర్లను హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్, పిల్లలందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, పి.మల్లేష్, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## స్వామి గురునాధం మృతి ..

### మాజీ ఎంపీ నామ సంతాపం..

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**

ఖమ్మం కార్పోరేషన్ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రి గురునాధం మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేశారు. గురునాధం కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

## సీఎం ఏనుముల రేవంత్ రెడ్డిని కలిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

### మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని సీఎం ను కోరిన..ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ అసెంబ్లీ కార్యాలయం, హైదరాబాద్ నందు సీఎం పేసీలో కలిసి వైరా నియోజకవర్గలో పలు అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరాలో రైతు సదస్సు బహిరంగ సభలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 100 కోట్లకు ప్రతిపాదనను పంపించమని ఆయన కోరారు. అట్టి 100 కోట్ల అభివృద్ధి పనుల జాబితాను ముఖ్యమంత్రి కి అందిస్తూ త్వరగా నిధులు మంజూరు చేయాలని సీఎం ను కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నందుకు వైరా నియోజకవర్గ ప్రజలతరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిసి రోడ్ల పనులను ప్రారంభించిన.. మాజీ ఎంపీపీ

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 21 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాల్వ శ్రీరాంపూర్ మండలంలో శనివారం 2వ వార్డు 6వ వార్డు 10 వ వార్డు లో రూ.15 లక్షల నిధులతో మండలంలో చేపట్టిన సీసీ రోడ్లకు మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ మునీర్, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మాజీ మార్కెట్ చైర్మన్ రామచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య, మాజీ ఎంపీటీసీ బంగారి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ శివరామకృష్ణ, డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచందర్,మెట్టు శ్యామ్,గోలి సుధాకర్, వొడ్నాల రమేష్, జనగామ అన్వేష్, బూర్ల రవి, గోలి శ్రీకాంత్,మోటం రాజశేఖర్, బొబ్బిలి శ్రీనివాస్, భూషణవేణ లక్ష్మయ్య, బొబ్బిలి రాజయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల ఎన్నిక



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 21 అక్షరం న్యూస్:**

మండలంలోని మీర్జంపేట గ్రామంలోని 141 బూత్ అధ్యక్షునిగా ఉయ్యాల నరేష్ కార్యదర్శిగా పంజల సతీష్ మరియు 142 బూతు అధ్యక్షునిగా ఉల్లి రమేష్ కార్యదర్శిగా తిరుపతి రెడ్డి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జ్ శీలారపు పర్వతాలు జిల్లా ప్రబారి పోచం ఎన్నికల సహించార్జ్ సముద్రాల శ్రీనివాస్ బిజెపిమండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ నియంత్రణకై ఎఎస్ఆర్ కళాశాల కృషియాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులతోతనిఖీలు



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 21 (అక్షరంన్యూస్ )**

మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై స్థానిక ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్పందించి వాటి నివారణకు తన వంతుగా కృషి చేస్తుంది. అందులో భాగంగా శనివారం యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు కే భరత్ కుమార్ పి శ్రీనివాసరావు కిరణ్ లతో కలసి కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు కళాశాల పరిసర ప్రాంతాలలోని పాన్ షాపులు బడ్డీ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపులు యజమానులతో వారు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వలన సమాజం అస్తవ్యస్తమవుతుందని, దీని పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఎవరైనా వీటిని విక్రయించినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ సమాజంలో ఒక మాఫియా ఈ డ్రగ్స్ ను విద్యార్థులకు అలవాటు చేస్తున్నారని అంతేకాకుండా యువతరాన్ని దీని బారిన పడే విధంగా వారు పావులు కదుపుతున్నారు అన్నారు. ఆ మాఫియా బారిన పడకుండా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు యువతరానికి సూచించారు. బడ్డీ కుట్లు పాన్ షాప్ లో యజమానులు అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ఎవరైనా వికరించినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు. ఇలాంటి విషయాలు తెలిసిన వారు ఎవరైనాప్పటికీ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మంచి సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములై డ్రగ్స్ ను నియంత్రించాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ఆర్ జీ,వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు భారతరత్న బాబాసాహెబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్ ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు లింగమూర్తి రామచందర్ బడికల కృష్ణ జనగామ నరసయ్య పులి మోహన్.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య బొంకూరి,మధు, కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్ కాంపల్లి సతీష్ , జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్ తదితరులు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 21(అక్షరం న్యూస్):**

నిషేధిత పొగాకు ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వ్యక్తిని ముల్కనూర్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన అర్వపల్లి సతీష్ భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ, గట్లనర్సింగాపూర్, ముల్కనూర్ గ్రామాల్లోని కిరాణా షాపులకు పొగాకు ఉత్పత్తులను సరఫరా చేస్తున్నాడు. పక్కా సమాచారంతో నిందితున్ని పట్టుకొని, రూ.35 వేల విలువైన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మినా,సరఫరా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పోక్సో కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 21(అక్షరం న్యూస్):**

మైనర్ బాలికను వేధించిన ఇద్దరు వ్యక్తులపై ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు. శనివారం ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక రాజ్ కుమార్, గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రేసు అనిల్ అనే ఇద్దరు యువకులు, మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికంగా వేధించారు. ఈ మేరకు ఇద్దరు నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.....

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**600 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం.**
**డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి..**
**రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించడమే లక్ష్యం...**
**భూ భారతి చట్టం ద్వారా పేదల భూ హక్కులు పటిష్టం..**
**కల్లూరు మండలంలో డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి..**
**నెల రోజులలో కల్లూరు మున్సిపాలిటీ మంజూరు చేస్తాం..**
**ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి..**







**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**

కల్లూరు: రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల అంచనా విలువతో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి తినేందుకు సరిపడా భోజనం, కట్టుకునేందుకు బట్టలు, ఉండటానికి ఒక చిన్న ఇల్లు ఉండాలని కోరిక ఉంటుందని అన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించాలని గతంలో వైయస్సార్ హయంలో రికార్డు స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందని, నేడు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేస్తుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల కోసం ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఒకటి నిర్మిస్తామని, సుమారు 600 ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ లు నిర్మించడం జరుగుతుందని, నేడు కల్లూరు మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి, వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికీ దశ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల, మతాల కతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి గ్రామం నుంచి సేకరించిన దరఖాస్తులలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే చేపట్టామని, ఇప్పటి వరకు 21 లక్షల 17 వేల 734 మంది సర్వే పూర్తయిందని అన్నారు. డిసెంబర్ నెలాఖరులోపు సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఎక్కువ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి గతంలో మంజూరై లబ్ధిదారులకు అందించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని, వీటి నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు అభద్రతా భావం తొలగించి, వారిలో విశ్వాసం కల్పించేందుకు తెలంగాణ భూ భారతి చట్టం 2024 ప్రవేశపెట్టామని అన్నారు. గతంలో పెండింగ్ ఉన్న 9 లక్షల సాదా బైనామా దరఖాస్తులకు ఇందిరమ్మ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. ప్రజల కోసం తయారు చేస్తున్న భూ భారతి చట్టం సభలో ఆమోదం జరిగే సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు అసెంబ్లీకి హాజరు కాకపోవడం విచారకరమని అన్నారు. కల్లూరు మండలంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని, అదే విధంగా రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల డిమాండ్ మేరకు నెల రోజులలో కల్లూరు మున్సిపాలిటీ మంజూరు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో లిఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ,లి పార్లమెంట్ ఎన్నికలు ముగిసి ఆరు నెలల గడవక ముందే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గర్వ కారణమని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా ఇండ్లు కేటాయించాలని ఎంపీ మంత్రిని కోరారు. కార్యక్రమంలో లిలిసత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ,లి ప్రజలకు ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి నమూనా ఇండ్లు నిర్మించడం సంతోషకరమని అన్నారు. ప్రజా పాలన రావాలని ప్రజలు ఆశించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించారని, వారి రుణం తీర్చుకునే దిశగా పనిచేస్తామని అన్నారు. సత్తుపల్లిలో గిరిజన, గ్రామీణ ప్రజలు అధికంగా ఉంటారని, ఇక్కడ అధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మంత్రి ప్రత్యేక దృష్టి సాధించి అదనపు ఇండ్లు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కల్లూరు మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కోరారు. కల్లూరు మండలంలో విద్యార్థులు చాలా బాగా చదువుతున్నారని, ఇక్కడ ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ వసతి లేదని, ఇంటర్ పిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలని, కల్లూరు మున్సిపాలిటీగా తయారు చేయాలని, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, కల్లూరు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నీరజ ప్రభాకర్, డి. ఆనంద్, సిడిసి ఛైర్మన్ కె. నరేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ జయపాల్, మునిసిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన మహర్షి విద్యార్థి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 21**

సీఎం కప్ కరాటే పోటీల్లో మహర్షి విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ 2024 జిల్లాస్థాయి కరాటే పోటీల్లో మహర్షి విద్యాలయ విద్యార్థి భూక్య సౌమ్య భార్గవి గోల్డ్ మెడల్ సాధించారు. శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి కరాటే పోటీలలో మహర్షి విద్యాలయ పదవ తరగతి విద్యార్థి కురవి మండలం రాజోలు గ్రామం హరిదాస్ తండాకు చెందిన భూక్య సౌమ్య భార్గవి అండర్ 54 కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్ సాధించి, సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ యొక్క విజయానికి, రాష్ట్ర స్థాయి ఎంపికకు విశేషంగా కృషి చేసిన లిమహర్షి విద్యాలయ కరాటే కోచ్, కరాటే అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ యం. డి . అమీర్ పాషా, మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ యం. సుధ అర్జున్ రెడ్డి,స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ లకు సౌమ్య భార్గవి యొక్క తల్లిదండ్రులు ప్రముఖ సామాజిక వేత్త ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత భూక్యా బాలు నాయక్, స్వర్ణ లత లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు , స్కూల్ యాజమాన్యం భూక్యా సౌమ్యా భార్గవి కి చదువుతో పాటు క్రీడల్లో కూడ విశేషంగా రాణిస్తుందుకు ఆమెను ప్రత్యేకంగ అభినందించి భవిష్యత్ లో ఇంక ఎన్నో మెడల్స్ సాధించి తల్లిదండ్రులకు , గురువులకు, దేశానికి మంచి పేరు తీసుకు రావాలని ఉన్నంత శిఖరాలకు అదిరోధించాలని ఆశ బావ వ్యక్తం చేశారు.

# యాసంగిలో వరిని నేరుగా విత్తడం అవలంబిద్దాం.. సాగు ఖర్చును తగ్గించుకుందాం..

## వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్-డా. కే. రవి కుమార్





**ఖమ్మం/వైరా డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**

జిల్లా రైతులను ఉద్దేశించి వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్డా. కే. రవి కుమార్ మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో వరి అనేది ముఖ్యమైన ఆహారపంట. ప్రస్తుత పరిస్థితులలో వరి విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో, నార్లు పోసి, నాట్లు వేయడం అనేది రోజురోజుకి కూలీల కొరతతో, పెరిగిన కూలీల ఖర్చు వలన రైతుకు సాగు ఖర్చులు పెరుగుతుండటం అనేది జరుగుతుంది. అదేవిధంగా నాట్లు ఆలస్యమయ్యి కొన్ని సందర్భాలలో చీడపీడలు లేదా వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా సరైన దిగుబడులు రాక, సాగు ఖర్చు పెరిగి నికర ఆదాయం తగ్గడం జరుగుతుంది. ఈ పరిస్థితులలో వరిని సాంప్రదాయ నాటు పద్ధతిలో కాకుండా ప్రత్యమ్నాయ పద్ధతులైన "నేరుగా వరి విత్తే"పద్ధతి వైపు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపిస్తున్నట్లు గమనించడం జరుగుతుంది. ఈ సంధర్భంలో, ప్రస్తుత యాసంగిలో దమ్ములో నేరుగా వరి విత్తే పద్ధతుల ద్వారా వరిని విత్తుకున్నట్లయితే కూలీల కొరతను అధికమించడంతో పాటు పంటకాలాన్ని 7-10 రోజులు తగ్గి, సాగు ఖర్చును తగ్గించుకొని నికర ఆదాయాన్ని పెంచుకునే వీలుంటుంది.

నేరుగా వరి విత్తే పద్ధతులు :

దమ్ము చేసిన పొలంలో నేరుగా వరి విత్తే పద్ధతుల్లో వరిసాగు విధానం

1) వెదజల్లే పద్ధతిలో వరి సాగు.

2) డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు.

నేలలు :సమస్యాత్మక నేలలు (చౌడు / క్షారము / ఆమ్లము) తప్ప సాధారణంగా వరిని సాగు చేసే అన్ని నేలలు అనుకూలం. ముంపుకు గురయ్యే భూములు సాగుకు అనుకూలం కాదు.

రకాలు :ఆయా ప్రాంతానికి అనువైన రైతుకు ఇష్టమైన ఏరకమైన ఈ పద్ధతిలో సాగు చేసుకోవచ్చు.

విత్తన మోతాదు : రకాన్ని బట్టి ఎకరాకు 8-12 కిలోలు అవసరమవుతాయి.

విత్తనశుద్ధి,విత్తనాన్ని మండె కట్టడం : విత్తనాలను లీటర్ నీటికి 1 గ్రాము కార్బెండజిమ్ కలిపిన ద్రావణంలో 24 గంటలు నానబెట్టాలి. కిలో విత్తనాలకు లీటర్ ద్రావణము సరిపోతుంది. విత్తనాలను 24 గంటలు నానబెట్టి నానిన విత్తనాలను గోనె సంచిలో వేసి కాని లేదా గోనెసంచి కప్పిగాని 24 గంటలపాటు వుంచాలి. 24 గంటల తర్వాత విత్తనాలు ముక్కు పగిలి తెల్లగా మొను వస్తుంది. రబీ పంట కాలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటే విత్తనాలను నానబెట్టిన తర్వాత చలిని బట్టి 24-36 గంటలు మండె కట్టాలి. డ్రమ్ సీడర్ పద్ధతిలో గింజలను ముక్కు పగిలి తెల్లపూస వస్తే సరిపోతుంది. మొలక పొడుగ్గా వస్తే డ్రమ్ సీడర్ నుంచి విత్తనాలు రాలవు కావున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

విత్తే పద్ధతి : వెదజల్లే పద్ధతిలో దమ్ముచేసి చదును చేసిన పొలంలో మండె కట్టిన విత్తనాన్ని పొలమంతా సమంగా పలుచటి నీటి పొర ఉంచి వెద జల్లాలి. పొలంలో ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటలు తీసిన తర్వాత విత్తనాలను చల్లుకున్నట్లయితే మొక్కల సాంద్రత సమంగా ఉండేందుకు వీలుంటుంది. డ్రమ్ సీడర్ పరికరానికి 4 ప్లాస్టిక్ డ్రమ్ములుంటాయి. ప్రతి డ్రమ్ము 20 సెం.మీ. దూరంలో రెండు చివర్ల వరుసకు 18 రంధ్రాలు ఉంటాయి. ఈ డ్రమ్ములో మొలకెత్తిన విత్తనాలను నింపి మూత బిగించాలి. గింజలు రాలడానికి వీలుగా ప్రతి డ్రమ్ములో కేవలం 3/ 4 వంతు మాత్రమే గింజలను నింపాలి. గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగితే 8 వరుసల్లో వరుసకు, వరసకు మధ్య 20 సెం.మీ. దూరంలో గింజలు రాలతాయి. వరుసల్లో కుదురుకు, కుదురుకు మధ్య దూరం 5-8 సెం.మీ. వుంటుంది. ఒక్కో కుదురులో 5-8 గింజలు రాలడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల (మొలక సరిగ్గా లేకనో లేక పక్షులు తినివేయడం వల్లో) కుదురులోని గింజలు 50 శాతం దెబ్బతిన్నా మిగిలిన 50 శాతం గింజల నుండి వచ్చిన మొక్కల సాంద్రత సరిపోతుంది. రకాన్ని బట్టి గింజలు రాలడాన్ని బట్టి రంధ్రాలను స్టాపర్లో మూసుకోవాలి. సన్న గింజ రకాలకు రంధ్రం వదిలి రంధ్రం మూసేయాలి. ప్రతి 16 వరసులకు అడుగు వెడల్పు కాలిబాటలు ఉంచుకోవాలలీ :

విత్తడానికి అవసరమయ్యే కూలీలు :ఈ పద్ధతిలో ఒక ఎకరా విత్తడానికి కేవలం ఇద్దరు కూలీలు సరిపోతారు. విత్తడానికి పట్టే సమయం: ఒక ఎకరా విత్తడానికి సాధారణంగా 2 గంటలు సరిపోతుంది. ఒక రోజులో ఒక డ్రమ్ సీడర్ తో 3 ఎకరాల వరకు విత్తుకోవచ్చు. ఎరువుల యాజమాన్యం : ఈ పద్ధతికి కూడా సాధారణ పద్ధతిలో సిఫారసు చేసిన ఎరువుల మోతాదు సరిపోతుంది. కాకపోతే దమ్ములో నత్రజని ఎరువులు వేయకుండా కేవలం భాస్వరం ఎరువు (పూర్తి మోతాదు) మరియు పొటాష్ ఎరువు (సిఫారసు చేసిన మోతాదులో సగం) మాత్రమే వేయాలి. దమ్ములో కాని, విత్తేటప్పుడు కాని నత్రజనిని వేస్తే కలుపు ఎక్కువగా వస్తుంది. కాబట్టి ఆ సమయంలో నత్రజని ఇచ్చే ఎరువులను వేయకూడదు. నత్రజని ఎరువులను 3 భాగాలుగా చేసి 1/3 భాగం విత్తిన 15-20 రోజులకు, 1/3 భాగం విత్తిన 40-45 రోజులకు మరియు మిగిలిన 1/3 భాగం నత్రజనిని సగం పొటాష్ను విత్తిన 60-65 రోజులకు వేయాలి.

కలుపు యాజమాన్యం :నేరుగా గింజలను విత్తడం వలన కలుపు మొక్కలు కూడ వరి గింజలతో పాటే మొలకెత్తుతాయి. అందువల్ల ఈ పద్ధతిలో కలుపు మందును ఖచ్చితంగా వాడాలి. డ్రమ్ సీడర్ లాగిన లేదా వరి వెదజల్లిన 3 లేదా 4 రోజులలోపు 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ కలుపు మందును ఒక ఎకరం పొలంలో పిచికారీ చేయాలి. విత్తనాలు వేసిన 20-25 రోజులకు ఏ కారణం చేతనైన వెడల్పాటి ఆకులు మరియు సన్న ఆకు కలుపు ఉంటే ఎకరాకు 100-120 మి.లీ. బిస్ పైరిబాకు సోడియం కలుపు మందును పిచికారీ చేయాలి. డ్రమ్ సీడర్తో విత్తినప్పుడు, విత్తిన 20-25 రోజులకు కోనో వీడర్ ను నడపాలి. కోనో వీడర్ నడపడం వలన వరుసల్లో మొలచిన కలుపు భూమిలోకి కలియబడుతుంది. తర్వాత 10 రోజులకొకసారి 2 సార్లు కలుపు ఉన్నా లేకపోయినా కోనోవీడర్ను వరుసల్లో నడపడం వలన భూమి బాగా కదిలి, వేరు వ్యవస్థకు గాలి, పోషకాలు బాగా అందుతాయి. ఎక్కువ పీచు వేర్లు వృద్ధి చెంది వేరు వ్యవస్థ బలంగా తయారవుతుంది. దీని వలన అధిక సంఖ్యలో పిలకలు పెట్టడం వలన, కంకులు అధికంగా వచ్చి దిగుబడి పెరుగుతుంది. కోనోవీడర్ను నడపాలనుకున్న ముందురోజు సాయంత్రం పొలంలో పలుచగా నీరుపెట్టి కోనోవీడర్ను నడపాలి, ఇలా నడపడం వలన పలుచటి నీటి పొర మీద పళ్ళ చక్రాలకు మట్టి అంటుకోకుండా బాగా దొర్లుతాయి. పైరు పైరిగే దశలో అక్కడక్కడ ముఖ్యంగా సాళ్ళ మధ్యలో వుండే కలుపు మొక్కలను కూలీల చేత తీయించాలినీటి యాజమాన్యం : విత్తనం వేసినప్పటి నుంచి పొట్ట దశ వరకు పొలంలో నీరు నిల్వ వుండకుండా కేవలం బురదగా వుంటే సరిపోతుంది. ఎక్కువైన నీరు బయటకు పోవడానికి కాలువలు ఏర్పాటు చేయాలి. పంటకోత :సాంప్రదాయంగా కూలీలతో నాటు వేసే పద్ధతిలో పోలిస్తే దమ్ములో నేరుగా విత్తే పద్ధతిలో సాగుచేస్తే పంట వారం నుండి పదిరోజుల ముందే కోతకు వస్తుంది. దమ్ములో నేరుగా విత్తే పద్ధతిలో నారుమడి పెంపకం, నారుపీకడం, నాట్లు

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం ..

**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**




పాల్వంచ పట్టణం లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవమును అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. నేతాజీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పాఠశాలలో గణితమును బోధించే ఉపాధ్యాయులు అయినటువంటి గంగాధర్ , ప్రభాకర్ , రామకృష్ణ , సృజన, వాణి అత్యంత సుందరంగా గణిత శాస్త్ర నమూనాలతో అలంకరించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటమును ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్య అతిధిగా విచ్చేసిన పాఠశాల సిఆర్ఓ కె. మురళి కృష్ణ రామానుజన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా అంజలి ఘటించారు. తరువాత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు అందరూ పూలతో ఘన నివాళి అర్పించారు. తరువాత పాఠశాలలో విద్యార్థులందరికీ విజ్ఞాన ప్రశ్నావళి,చిత్రలేఖనం మరియు గణిత నమూనా సంబంధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం పాఠశాలలో గణిత శాస్త్రమును బోధించే ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ శ్రీమతి జి. కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్పుల్ డిఎన్ఎ సొసైటీ ఆధ్వర్యంలో టై-బెల్ట్స్ పంపిణి..




**ఖమ్మం/వైరా డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసే దిశగా సహాయ సహకారాలు అందిస్తామని తాము కూడా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నామని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులుచౌడవరపు బద్రి నారాయణ కార్యదర్శి కవితా రాణి అన్నారు. వైరా స్థానిక గుట్ట బడి పాఠశాల యందు పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు 9000 రూపాయలు విలువచేసే టై బెల్ట్స్ పంపిణీ చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు డాక్టర్ నాగ సుధ గార్ల సహకారంతో కార్యక్రమాలు చేపడుతున్నామని టై -బెల్ట్స్ యూనిఫాంసు విద్యార్థుల్లో క్రమశిక్షణకు, సమానత్వానికి, ఏకాగ్రతకు సూచికగా పనిచేస్తాయని శ్రీనివాసరావు అమెరికాలో నివాసం ఉంటున్నప్పటికిని ఒకప్పుడు వారు నివసించిన ప్రాంతంలోని పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ప్రత్యేకించి గుట్ట బడి ప్రాథమిక పాఠశాలకు ఎంతో గుర్తుంచుకోదగిన చరిత్ర ఉన్నదని ఆ ప్రాధాన్యతను ఆ యొక్క గుర్తింపును కొనసాగించే విధంగా విద్యార్థినీ విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని వారు కోరారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ టై బెల్ట్స్ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ప్రతినిధులు చౌడవరపు బద్రి నారాయణ, కవితా రాణి, మిట్టపల్లి భాస్కర్, పెనుగొండ ఉపేంద్రరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దుర్గాభవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాసచారి ఉపాధ్యాయులు గంగవరపు గృహలక్ష్మి, బండారు పద్మజ, యాస కృష్ణకుమారి, సునీత, పుష్ప, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఏకాగ్రత సాధించవచ్చు..
### యోగ ట్రైనర్ గుజ్జూరు శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**
విద్యార్థులు యోగాతో ఏకాగ్రత సాధించవచ్చునని ,అధ్యాపకులు మరియు యోగా శిక్షకుడు శ్రీ గుజ్జూరు శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ధ్యాన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యార్థులు మానసిక ధైర్యం పొందటానికి ప్రతిరోజు కొంత సమయం యోగా శిక్షణకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా యోగాకు సంబంధించిన అనేక నియమాలను విద్యార్థులకు తెలియజేసి ,విద్యార్థులు చేత ధ్యానం చేపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల జీవన విధానంలో యోగా భాగం కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్- టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షా బర్తరఫ్ చేయాలి...

**కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్.**
**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 21.**

కేంద్ర మంత్రివర్గము నుండి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని కిసాన్ పరివార్ సీఈవో వైద్యులు వివేక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సామాజిక దళిత, గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సభ్యుడు (%ూూూ% జిల్లా అధ్యక్షుడు)గుగులోతు శివవర్మ నాయక్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని భారీ నిరసన చేపట్టారు,అమిత్ షా ఖబడ్దార్ , అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి, అంటూ నినాదాలతో మానుకోట పట్టణంలో మార్మోగించారు.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన తిరస్కార స్వరంతో, అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు, భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు... ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు, తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు.. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.దళిత,గిరిజన,ప్రజా సంఘాల,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేతలు మహమ్మద్ ఫరీద్, సీనియర్ జర్నలిస్టు డివై గిరి,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, కిషన్ నాయక్,నీరుడు సమేల్, కన్నా,విద్యార్థి జన సమితి మనోజ్, లు మద్దతు పలికి మాట్లాడారు ......అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు.. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సభ్యులు విష్ణు నాయక్, గోర్ సేన బిచ్చు నాయక్,హరి నాయక్,ఎల్ హెచ్పిఎస్ జిల్లా నేతలు శ్రీను నాయక్,%ూూూ% జిల్లా నాయకులు గుగులోతు వెంకటేష్ నాయక్,బానోతు జవహర్లాల్ నాయక్, కిసాన్ పరివార్ టీమ్ సభ్యులు ఎడలి వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ టి పి సి సెయింట్ క్లియర్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఎన్ టి పి సి సెయింట్ ప్లేయర్ హై స్కూల్ లో విద్యార్థులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం సెయింట్ క్లైర్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులు క్రిస్మస్ దుస్తులు ధరించి క్రిస్మస్ నాటిక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అదేవిధంగా విద్యార్థులు ప్రార్థన గీతాలు క్రిస్మస్ నృత్యాలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ఎన్ టి పి సి జి ఎమ్ బీనయ్ జోస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండగ వేడుకలు ప్రేమతో ఆనందంగా జీవించడం మానవతా విలువలు పెంపొందిస్తుందని అన్నారు ,ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డొమినిక్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పతీ ఎకరాకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### రూ.148 కోట్లతో కాలువల మరమ్మతు పనులు -జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 21:**
దేవాదుల ద్వారా సాగునీటి కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్న రైతుల చిరకాల ఆకాంక్ష నేరవేర్చడానికి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందించడమే ప్రభుత్వ ల క్ష్యమని, అందుకు అనుగుణంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబ అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బోయినగూడెం నుండి కంచనపల్లి మీదుగా లింగాలఘణపురం మం డలంలోని నవాబుపేట రిజర్వాయర్ కు వెళ్లే ప్రధాన కాలువను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తదితరులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కంచనపల్లి, గబ్బెట, కన్నాయిపల్లి, కోడూరు, రామన్నగూడెం గ్రామాలలోని సుమారు ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే ఎమ్మెల్యే కడియం శ్రీహరి లక్ష్యమని, కాలువల మరమ్మతు పనుల కోసం ప్రభుత్వం రూ.148 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. రైతును రాజు చేయడానికి గోదావరి జలాలతో చెరువులు నింపి ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, లింగాజీ, లోనే శ్రావణ్ కుమార్. మల్లేష్, లోనే రవిందర్, సోమాజీ, లక్ష్మారెడ్డి, వెంకన్న, అశోక్, అంజయ్య, గొల్లూరి పృథ్వి, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం ట్రస్టు సేవలు అభినందనీయం..
### - మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**
తల్లాడ: విద్యారంగ అభివృద్ధికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలకు 15 కుర్చీలను హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు, ఆరోగ్య కేంద్రాలకు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు నందిస్తున్నారని ఇది ఎంతో హర్షణీయమన్నారు. చేయూతనందుకున్న వారు ఉన్నత శిఖరాలను అధిరోహించిన తర్వాత తమ వంతుగా ఇతరులకు సహాయపడాలన్నారు. సందర్భంగా ట్రస్టు బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి మహంకాళి సరోజిని, ఉపాధ్యాయులు సిహెచ్ గిరిజారాణి, బి. శారదాదేవి, పి. సనత్ కుమార్, -ఎస్. రామారావు, ఎస్కె లాల్ సయ్యద్, డి. రత్నకుమారి, విద్యాధర్, ఇమ్మానియేల్ రాజు, గోపాలరావు, రామకృష్ణ స్వామి, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్రీడలను ప్రారంభించిన సేవా సమితి అధ్యక్షురాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళలకు గృహిణులకు ఉద్యోగులకు నిర్వహిస్తున్న ఆటల పోటీలు శనివారం సింగరేణి ఆర్జీవన్ సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఆటల పోటీలలో బాల్ ఇన్ ద బాస్కెట్ బాంబ్ ఇన్ ది సిటీ, లెమన్ స్పూన్ రన్, గ్లాస్ పిరమిడ్, పిల్లలు యువతులకు మరియు మహిళలకు రన్నింగ్ రేస్ బెలూన్ బ్లాస్ట్, తదితర పోటీలు నిర్వహించడం జరిగినది ఇందులో ఎంపికయిన వారికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రదాన వేడుకలో బహుమతుల ప్రాదనోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమమానికి ఆర్జీ. 1 సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరై పోటీలను ప్రారంభించటం జరిగింది.ఇట్టి ఎంపికయిన పిల్లలకు సింగరేణి ఆవిర్బావ ప్రదాన వేడుకలో బహుమతుల ప్రాదనోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో సేవా సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి బీన సింగ్, చిలుక లక్ష్మి, స్పోర్ట్ సూపర్ వైజర్ రమేష్, కో ఆర్డినేటర్ మేడి తిరుపతి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులదే - ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు,
### - విభాగాధిపతి ప్రభుత్వ పాలన.. మానవ వనరుల విభాగం.





**వరంగల్/ జిల్లా డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**
శనివారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసినటువంటి కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్. చిర్రా రాజు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తమ విధిగా భావిస్తూ మొక్కల పెంపకాన్ని చేపడుతూ విశ్వవిద్యాలయాన్ని పచ్చదనంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు,డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ మోహన్, పరిశోధక విద్యార్థులు , పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కు
### కాంగ్రెస్ నేత కొప్పుల చంద్రశేఖర్ పరామర్శ..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. శనివారం ద్వారకా నగర్ లోని వారి నివాసానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వెళ్లి స్వామి రమేష్ ను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 21:**
మండలంలోని పడమటిగూడెం గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులుశుక్రవారం రాత్రి దాడి నిర్వహించారు. ఎస్ఐ డి.నరేష్ కథనం ప్రకారం పడమటిగూడెం గ్రామ శివారులో పది మంది పేకాట ఆడుతుండగా దాడి చేయగా అయిదుగురు పరారయ్యారు. పేకాట ఆడుతున్న అయిదుగురిని పోలీసులు అదుపులోకి తీసుక ని, వారి నుంచి రూ.28వేల500 నగదు. మూడు సెల్ ఫోన్లు, ఒక మోటారు సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు. అయిదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి...

**మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలి..**
**అమీషాకు కేంద్ర హోం మంత్రిగా కొనసాగే అర్హత లేదు..**
**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.**
**వైరా రింగ్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ.**




**ఖమ్మం/ వైరా డిసెంబర్ 21 (అక్షరంన్యూస్)**
భారత పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షాకు కేంద్ర హోంమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుండి అంబెద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని అమిత్ షా ఖబడ్దార్, అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై తిరస్కార స్వరంతో వ్యంగ్యంగా అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందని, బీజేపీ మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్ సాక్షిగా బయట పడిందన్నారు.

దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, పార్లమెంటు ప్రతిష్టను, రాజ్యాంగ విలువలను అగౌరపరిచే విదంగా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్ షా వాక్యాలు అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అనగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని, మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలని, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ విద్వేషాలకు కారకుడైన అమిత్ షా ను వెంటనే భర్త రఫ్ చేసి మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, పారుపల్లి కృష్ణారావు, మల్లేంపాటి రామారావు, గుమ్మా నర్సింహారావు, షేక్ మజీద్, కామినేని రవి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, షేక్ మజీద్ బి, షేక్ రేహనా, నర్వనేని ఆదిలక్ష్మి, షేక్ నాగుల్ పాషా, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, మోడా శారాబంది, మాడపాటి మల్లికార్జున్, ఎస్.డి పాషా, యనమద్ది రామకృష్ణ, ఓర్పు సీతారాములు, అమరనేని కృష్ణ, నక్కా రాంబాబు, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఫుడ్ కార్నివాల్ అండ్ గేమ్ ఎక్స్పో



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 21 అక్షరం న్యూస్**

స్థానిక మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల లో ఫుడ్ కార్నివల్ అండ్ గేమ్ ఎక్స్పో విజయవంతంగా నిర్వహించింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు అధ్యాపకులు మరియు సందర్శకులు హాజరయ్యారు. ఫుడ్ కార్నివల్ విభిన్న రకాల వంటలను కలిగి ఉండి గేమ్ ఎక్స్పోలో అత్యధిక గేమింగ్ సాంకేతికతను ప్రదర్శించారు ఇందులో 60 ఫుడ్ స్టాల్స్ సంప్రదాయ రుచికరమైన వంటకాల నుండి ఆధునిక ఫ్యూజన్ వంటకాల వరకు ప్రతిదీ అందించారు గేం ఎక్స్పోలో అదే సమయంలో సరికొత్త గేమింగ్ టెక్నాలజీని ప్రదర్శించి మరియు ఉత్తేజ కరమైన మెదడు పదను చేసేటువంటి పోటీలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఈవెంట్ విజయంతో మేము సంతోషిస్తున్నాము ,ఈ కార్యక్రమం మా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మరియు సందర్శకులకు వినోద భరితంగా ఆనందించడానికి ఒక ప్రత్యేక వేదికను అందించింది. ఈ కార్యక్రమంలో వెయ్యికి పైగా సందర్శకులు మరియు విద్యార్థులు హాజరవడంతో ఈ ఈవెంట్ భారీ విజయాన్ని సాధించింది భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కళాశాల యోచిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్ అకౌంట్ ఆఫీసర్ పడాల పవన్ కుమార్ అకాడమిక్ ఇంచార్జ్ ఇజాజ్ ఖాన్, విభాగాధిపతులు శశికాంత్ ,అనిల్ భరత్, హర్షియా, మరియు అధ్యాపకులు నవ్య దీపిక శ్రావణి కార్తీక్ రమేష్ మొదలగువారు పాల్గొన్నారు

# గాయత్రి విద్యానికేతన్‌లో మ్యాథ్స్ ఎక్స్ పో



**పెద్దపల్లి టౌన్ డిసెంబరు 21 అక్షరం న్యూస్**

ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ , కరెస్పాండెంట్ రజనీ దేవి లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రదర్శనలో పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 200 కు పైగా గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా పరిశీలించి, నమూనాల పని విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆసక్తికర పజిల్స్, ఆటలు ఆడి పిల్లలను ఆనందపరిచారు. ఈ ఎగ్జిబిషన్ లో ట్రిగొనమెట్రీ పార్క్, జామెట్రీ పార్క్, కాసినో గేమ్, పైథాగరస్ సిద్ధాంతం నమూనా, పలు జ్యామితీయ, ఘాతాంకాల నమూనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మన అందరికీ గర్వకారణం అనీ, ఆయన ప్రతిపాదించిన పలు సిద్ధాంతాలు నేటికీ కూడా గణిత శాస్త్రవేత్తలు నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారని, ఆయన గణిత శాస్త్రమునకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రాయల్ ఫెలోషిప్ ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం చాలా చక్కనైన గణిత నమూనాలను రూపొందించి, వాటిని వివరించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, ఈ గణిత ఎగ్జిబిషన్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు రజియుద్దీన్, రాజ్ కుమార్, నవ్య, సుష్మలత లను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకృతిలో కూర్చొని నెంబర్ ని ఫామ్ చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలో ద్వితీయ బహుమతి పొందిన సింగరేణి రెస్క్యూ టీం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్21 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలు జార?ండ్ రాష్ట్రంలోని కోల్ ఇండియా హెడ్ క్వార్టర్ దన్బాద్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉజ్వల్ థా డైరెక్టర్ జనరల్ మైన్స్ ఆఫ్ సేఫ్టీ పాల్గొని బహుమతులు అందజేశారు. సింగరేణి సంస్థ నుండి పాల్గొన్న టీములు ద్వితీయ బహుమతిని పొందడంతో పాటు అనేక వ్యక్తిగత బహుమతులను కూడ గెలుపొందారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోని రెస్క్యూ సేవలలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్స్ చల్లా రవీందర్ రెడ్డి ను ఘనంగా సన్మానించి బహుమతిని అందజేసారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరరావు సూపరింటెంట్ ఆఫ్ రెస్క్యూ మైన్స్, మాధవరావు ఇన్స్పెక్టర్, నరసింహమూర్తి తో పాటు 25 సంవత్సరాలు రెస్క్యూ సర్వీస్ పూర్తి చేసుకున్న పర్సన్స్ దొంత వెంకటేశ్వర్లు, చల్లా రవీందర్ రెడ్డి, ఎలిగేటి ఆనందం నీలం రవి, మహ్మద్ రఫీ భూతల లింగా రావు, కాంతల మల్లారెడ్డి, పెరాల శ్రీనివాస్, అకుల కృష్ణమూర్తి, కన్నం సాంబయ్య,తిరుమల రావు, జిల్లాల సమ్మిరెడ్డి, ఐత శ్రీనివాస్ , బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహ్మద్ ఖాసిం, కట్కూరి రవీందర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని ఏసిపి కార్యాలయమును తనిఖి చేసిన సిపి

**జ్యోతి నగర్ డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఏసిపి కార్యాలయమును శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ గారికి ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలకారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ రమేష్ ని అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని సబ్%-%డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ఈ తనిఖీలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సీఐ రాజు, తదితరులు పాల్గోన్నారు.

# స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో ముందస్తు క్రిస్మస్ వేడుక



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 21 అక్షరం న్యూస్**

క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న క్రైస్తవ సమాజం దీనులకు అవసరతలో ఉన్నవారికి సహాయ సహకారాలు చేయాలని రచయిత సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజ్ పిలుపునిచ్చారు నిర్భాగ్యులను వారి దుఃఖ సమయంలో పరామర్శించడంలో నిజమైన క్రిస్మస్ ఆనందం దాగి ఉందని ఆయన అన్నారు పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో క్రిస్మస్ నిర్వహించి కేకును కట్ చేసి కేకులను పంచారు చలి తీవ్రమవుతున్న నేపథ్యంలో సోమగూడెం ప్రాంతానికి చెందిన అరేపల్లి డేవిడ్ సౌజన్యంతో ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు దుప్పట్లను అందించారు ఈ కార్యక్రమంలో ఈదునూరి రమేష్ పులిపాక అబ్రహం అశకిరణ్ పాల్గొన్నారు

# జడ్.పి.హెచ్.ఎస్ పొట్లపల్లిలో ఆహారోత్సవం వేడుకలు..



**హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 21(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శనివారం రోజున అహారోత్సవం వేడుకలను తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వివిధ రకాలైన పౌష్టికాహారలు తీసుకువచ్చారు. వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యన్.సంధ్య శ్రీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తెచ్చిన ఆహార పదార్థాలను పరిశీలించి వాటిలో ఉన్న పౌష్టికాహారపు పోషకాల గూర్చి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సంధ్య శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు వి.సువర్ణ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# రామగుండం పోలీస్ కమీషనరేట్ లో మొదటి అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం

## ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పేర్కొన్నారు. డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలంటీర్స్ రామ్ మోహన్ బండా, ఓం ప్రకాష్ నిర్వహించిన మెడిటేషన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....యోగా అనేది మన ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన ఆధ్యాత్మిక మరియు భౌతిక అభ్యాసం. ఈ ఆధునిక కాలంలో ధ్యానం, యోగ విశ్వ వ్యాప్తమవుతున్నందుకు సంతోషంగా ఉంది అన్నారు. నిత్య ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ విధులలో ప్రతి రోజు ఉంటూ చాలా రకాల ఒత్తిడికి, మానసిక, శారీరకంగా అలిసిపోతుంటారు. ఆరోగ్యం పైన శ్రద్ధ వహించక అనారోగ్యాలకు గురి అవుతుంటారు కావున ధ్యానం, ప్రాణాయామం, సుదర్శన క్రియ యోగా చాలా ముఖ్యమైనవి. ఇవి అన్ని రకాల ఒత్తిడి, బాధలను తొలగిస్తాయి. ఫలితంగా, పని చేస్తున్నప్పుడు మీకు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా తాజాగా ఉన్నట్లుగా అనిపిస్తుంది అన్నారు. మన దైనదిన జీవితం ఆనందకరంగా, ప్రశాంతంగా మార్చుకోవడానికి యోగా, ధ్యానం మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. లిఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలంటీర్లు ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి ఎప్పుడు చేయాలి నియమ నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. లిఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘువేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ ఓ శ్రీనివాస్, ఆర్ఐ లు శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ ఎస్ఐ అనిల్,ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలంటీర్స్ రామ్ మోహన్ బండా, ఓం ప్రకాష్ గారు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాపాలన కాదు పోలీసు పాలన

- ప్రశ్నిస్తే కేసులు... నిలదిస్తే అరెస్టులా...
- బీఆర్ఎస్ బద్నాం చేయాలన్న లక్ష్యంతో రాజకీయ కక్షలతో కే.టీ.ఆర్ గారిపై అక్రమ కేసులు
- కె.టీ.ఆర్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలి...
- రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్





**జ్యోతి నగర్ డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్రం లో ప్రజాపాలన కాదు పోలీసు పాలన సాగుతోంది... ప్రశ్నిస్తే కేసులు... నిలదిస్తే అరెస్టులు... బీఆర్ఎస్ను బద్నాం చేయాలన్న లక్ష్యంతో రాజకీయ కక్షలతో కే.టీ.ఆర్ గారిపై అక్రమ కేసులు పెట్టారని వెంటనే కేసులను ఎత్తివేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్త టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం ఆవరణలో బి.టీ.ఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామిలు నేరవేర్చాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రిలే నిరహరదీక్షలు 2 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లో ఫార్ములా ఈ- కార్ రేసింగ్ నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాజకీయ కక్షలతో కే.టీ.ఆర్ గారిపై అక్రమ కేసులు పెట్టారని బీఆర్ఎస్ కేటీఆర్ను బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు రేవంత్ సర్కార్ దిగుతుందన్నారు. లగచర్ల లో రైతులు భూములు ఇవ్వనందుకు వారిపై కేసులు పెట్టి అనారోగ్యం ఉన్న రైతుకు సంకెళ్లు వేసింది రేవంత్ సర్కార్ అన్నారు. కే.టీ.ఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామిలు నేరవేర్చాలని .కే.టీ.ఆర్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేదాకా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరహరదీక్షలు సాగుతాయని హెచ్చరించారు. రాబోవు కాలంలో ప్రజా కోర్టులో రేవంత్ సర్కారుకి తగిన శాస్తి జరగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసి అముల నారాయణ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్ బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయ రెడ్డి, గోపు అయులయ్య యాదవ్, నూతి తిరుపతి రాకం వేణు మెడి సదయ్య జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ సింహచలం పరత్నకర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ జక్కుల తిరుపతి పోషం కొల సంతోష్ ఆడప శ్రీనివాస్ బాసంపెల్లి జద్సన్ నీరటి శ్రీనివాస్ పిల్లి రమేష్ బుర్ర శంకర్ గౌడ్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ రామరాజు వెంకన్న కోడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ కర్రి ఓదేలు నిట్టూరి రాజు కిరన్ జీ నాగరాజు సారయ్య నాయక్ బచ్చాల రాములు శాంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గంగాధర చౌరస్తా లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు






- మరి చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా లో ఎప్పుడు?
- గంగాదర లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ని ఏర్పాటు చేయటం హర్షించతగినది
- మరి నియోజకవర్గ కేంద్రము, నియోజకవర్గం లో ఏకైక మునిసిపాలిటీ
- ఎప్పుడూ రద్దీగా వుండే చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ నియంత్రణ కు
- చర్యలు ఏవి అంటున్న చొప్పదండి పట్టణ, మండల ప్రజలు

చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)చొప్పదండి నియోజకవర్గ కేంద్రము, చొప్పదండి నియోజకవర్గం లో ఏకైక మున్సిపాలిటీ అయిన అలాగే చొప్పదండి పట్టణం లో ప్రధాన కేంద్రము, వాణిజ్య కూడలి, వ్యవసాయ మార్కెట్, పలు బ్యాంక్ లు, దుకాణా




సముదాయాలు, వివిధ గ్రామం లకు వెళ్లేందుకు కూడలి అయిన ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ నియంత్రణ కు ఏర్పాట్లు లేకపోవటం ఏమిటని చొప్పదండి పట్టణ, మండలం ప్రజలు అనుకుంటున్నారు.

నాలుగు రోజుల నుంచి గంగాధర చౌరస్తా లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ని గంగాధర చౌరస్తా లో నియమించి ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టటం నిజముగా హర్షనీయం అని, అలాగే చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా లో కూడా ట్రాఫిక్ నియంత్రణ కు ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ నియంత్రణ కు ఏర్పాటు చేయాలనీ, అదేవిదంగా ఎన్టీఆర్ చౌరస్తా లో పోలీస్ ఔట్ పోస్ట్ క్యాబిన్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ నియంత్రణ చేసే క్యాబిన్ ఏర్పాటు చేసి మైకు పట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీస్ వ్యవస్థ ఉన్నట్లు అయితే వాహనదారులు తమ వాహనాలను వేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెళ్తారని దీనివల్ల ప్రమాదం లు జరగకుండా ఉంటాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఇకనైనా చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ ని నియంత్రణ చేసే వ్యవస్థ ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# గంగాదర చౌరస్తా లో ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు

- ట్రాఫిక్ కానిస్టేబుల్ తో ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు
- నాలుగు మండలం లకి కూడలిగా గంగాధర చౌరస్తా
- గతం లో లాగా పోలీస్ ఔట్ పోస్ట్ క్యాబిన్ ఏర్పాటు చేయాలి.

చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 21 (అక్షరం న్యూస్ ) కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం లోని మధుర నగర్ లోని గంగాదర చౌరస్తా లో ట్రాఫిక్ కానిస్టేబుల్ తో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు.చొప్పదండి నియోజకవర్గం లో గంగాదర చౌరస్తా నాలుగు మండలం లకి ముఖ్య కూడలి గా ఉంటుంది.

గంగాధర మండలం తో పాటు చుట్టు పక్కల మండలం లు అయిన బోయిన్ పల్లి మండలం లోని 10 గ్రామాల ప్రజలు, రామడుగు మండలం లోని 5 గ్రామాల ప్రజలు, పెగడపల్లి మండలం లోని 5 గ్రామాల ప్రజలు, కొడిమ్యాల మండలం లోని 10 గ్రామాల ప్రజలు నిత్యం ఏదో ఒక నిత్యావసర వస్తువులు తీసుకుని వెళ్లేందుకు గంగాదర చౌరస్తా కు వస్తుంటారు. అదేవిదంగా గంగాధర లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



కి కాలీ స్థలాలు, ఇండ్ల రిజిస్ట్రేషన్ కొరకు నిత్యం కొత్తపల్లి మండలం, చొప్పదండి మండలం, చొప్పదండి పట్టణం, రామడుగు మండలం, గంగాధర మండలం లోని ప్రజలు రిజిస్ట్రేషన్ పనుల నిమిత్తం గంగాధర కు వస్తోంటారు. అదేవిదంగా గంగాధర లోని శనివారం గేదెల, పశువుల అంగడి జిల్లాలోనే ప్రముఖమైనది. ఈయొక్క అంగడికి కూడా ఎక్కడెక్కడి నుండో పశు వులను గంగాధర కు తీసుకు వస్తుంటారు.

ఇలా పలు రకాలైన పనులకు గంగాధరకు వచ్చే ప్రజలతో గంగాధర చౌరస్తా నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. ఇలా నిత్యం రద్దీగా ఉండటం వలన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం తో తరచూ చౌరస్తా లో ప్రమాదం లు జరుగుతున్నాయి.

అయితే గతం లో ఒక నాలుగు సంవత్సరాల క్రితం గంగాధర చౌరస్తా లో గంగాధర బ్లాక్ వైపు వెళ్లే మార్గం లో పోలీసు ఔట్ పోస్ట్ క్యాబిన్ ఉండేది. అయితే నాలుగు సంవత్సరాల క్రితం ఆ క్యాబిన్ ను ఏదో కారణం తో తీసేయటం వలన ట్రాఫిక్ నియాంత్రణ చేసే వారు లేక తరచూ ప్రమాదం లు జరుగుతున్నాయి.

అయితే గత నాలుగు రోజుల నుంచి తిరిగి ట్రాఫిక్ నియంత్రణ కు ట్రాఫిక్ కానిస్టేబుల్ ని ఏర్పాటు చేయటం తో చౌరస్తా లో ప్రమాదం లని తగ్గించవచ్చని ప్రజలు అనుకుంటున్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ తో ట్రాఫిక్ నియంత్రణ చర్యలే కాకుండా చౌరస్తా లో అటు బోయిన్ పెల్లి వైపు అలాగే ఇటు బూరుగుపెల్లి, గంగాధర బ్లాక్, పెగడపల్లి వైపు వెళ్లే దారిలో పోలీసు ఔట్ పోస్ట్ క్యాబిన్ ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇప్పనపల్లి హరికిషన్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆహారోత్సవం



చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 21 (అక్షరం న్యూస్ )

చొప్పదండి లోని ఇప్పనపెల్లి హరికిషన్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం రోజు తెలంగాణ పోషణ ఆహారోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పాఠశాల శ్రేయోభిలాషి మాజీ జడ్పిటిసి సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య, మొదలగు వారు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పేరెంట్స్ -టీచర్స్ సమావేశానికి తల్లిదండ్రులు తక్కువ హాజరగుచున్నారని, విధిగా తల్లిదండ్రులు తప్పకుండా హాజరుకావాలని హాజరైతేనే విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల బోధన, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు తెలుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య మాట్లాడుతూ పిల్లల్ని గారాబంగా కాకుండా బాధ్యతగా పెంచాలన్నారు. ఫోన్ అందుబాటులో లేకుండా,చెడు స్నేహితులకు దూరంగా ఉంచాలన్నారు. తర్వాత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తెచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు.ఇందులో పోషక విలువలు కలిగిన నువ్వుల లడ్డు, కూరగాయలు పళ్ళతో చేసిన సలాడ్, ఉడికించిన బొబ్బర్లు, శనిగలు, కందగడ్డ మొదలగు ఆహర పదార్థాలు ప్రదర్శించి విద్యార్థులకు అందించారు.ఈసమావేశంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాషా, వీరెందర్, శారద, సమత తదితరులు పాల్గొన్నారు.సమావేశ అనంతరం తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేసినారు.

## ఎన్ని అక్రమ నిర్బంధాలు విధించినా ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు




జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి

చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 21 (అక్షరం న్యూస్ )

తహసీల్దార్ ముందు స్థానిక చొప్పదండి పోలీస్ లు బైండోవర్ చేయడాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ఖండించారు. ఉద్యమ కాలంలో ఉన్నటువంటి కేసులను అన్ని చేర్చి బైండోవర్ చేయడం ఆరు నెలల వరకు ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనవద్దని చెప్పటం ఏమిటని, ఎన్ని నిర్బంధాలకు గురిచేసినా ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఆపేది లేదని కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టడం ఏంటని అన్నారు. కెసిఆర్,కేటీఆర్ నాయకత్వంలో ఉద్యమ సమయంలో శాంతియుతంగానే ఉద్యమించామని రాబోయే కాలంలో కూడా శాంతియుత మార్గంలోనే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే క్రమంలో పోరాటం ఆపేది లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై, ప్రజా సమస్య లపై ఎట్టి పరిస్థితుల్లో వెనకడుగు వేసే సమస్య లేదని ప్రాణ ఉన్నంతవరకు చొప్పదండి ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎన్ని నిర్బంధాలు చేపట్టిన కెసిఆర్ కేటీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతానని ఏనుగు రవీందర్ రెడ్డి తెలిపారు.

## ఆర్నకొండ ఉన్నత పాఠశాల లో శ్రీనివాస రామానూజం జయంతి వేడుక



చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 21( అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం ఆర్నకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ముందస్తుగా శ్రీ శ్రీనివాస రామానుజం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గణిత ఉపాధ్యయులు కానిగంటి రాజమౌళి, గోళ్ళ గంగాధర్ లు పాఠశాల విద్యార్థులకు గణిత క్విజ్, గణిత మేల , రామానుజం గూర్చి వక్తృత్వ , చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. 18 మంది విద్యార్థినిలు వారి చేతి పై గణిత గుర్తులు తో, సూత్రాలతో మెహంది వేసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రామానూజన్మా గూర్చి ఉపాధ్యాయులు మాట్లాడుతూ రామానుజన్ ఆతి చిన్న వయస్సులో ఉన్నప్పుడు గణితంలో ప్రావీణ్యం సంపాదించారని , పెద్ద తరగతి విద్యార్థులకు ట్యూషన్ కూడా చెప్పారని . అతను కనుగొన్న గణిత సూత్రాలు ఇప్పటికి కూడా అంతు చిక్కకుండా అన్ని రంగాలలో ఉపయోగపడుతున్నాయని, అతని సమకాలికులైన గణిత శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ హార్డి అతనిని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో కలుసుకొని భారతదేశానికి ఇతను ఒక కల్కితురాయిగా పేర్కొన్నాడని అన్నారు. అలాగే గణిత శాస్త్రంలో అతను చేసిన సేవలు ,రామానుజం నెంబర్ గా 1729 ప్రసిద్ధికెక్కినది. విద్యార్థులు రామానుజం వలె గణితం పై మక్కువ పెంచుకుని నిత్య జీవితంలో ఉపయోగించుకోవాలని, నిత్య జీవితం లో గణితంలో ప్రావీణ్యం వున్నవారు ఎలాంటి సమస్య లో వున్న దానికి బెదురక సాధన కు ప్రయత్నిస్తారు కానీ కృంగిపోరు , మిగతా సబ్జెక్టులు ల లో ముందంజ లో ఉంటూ, లాజిక్కులు, కారణాలు, హేతునికరణ దృష్టి కలిగి ఉంటారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ , హరిత, వెంకటేశ్వర రావు, ప్రార్థన, శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారుం

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల లో క్రీడా పోటీలు




చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 21 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం రుక్మాపూర్ లోని ఆదర్శ పాఠశాల నందు శనివారం రోజున నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమం లో చొప్పదండి మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, నవతరం యూత్ ఆధ్యక్షులు సాయి గణేష్, నెహ్రు యువకేంద్రం వాలంటీర్లు చల్లా అనూష్,ఆకాశ్,రాజు, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులకు కోకో కబడ్డీ,పోటీలను నిర్వ హించారు. ఈ పోటీల్లో గెలుపొందిన్ విదార్థులకు క్రీడా సామాగ్రిని,మెమొంటోస్ సర్టిఫికేట్స్ మెడల్స్ ని అందించారు.

## మృతి చెందిన సంఘ సభ్యుని కుటంభానికి సొసైటీ తరపున ఆర్థిక సహాయం

**-సొసైటీ తరపున ఆర్థిక సహాయం అందించిన**

**-పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లా రెడ్డి**

**-సొసైటీ సెక్రెటరీ కళ్లెం తిరుపతి రెడ్డి**



చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 21( అక్షరం న్యూస్ )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండి లో సభ్యుడైన చాకుంట గ్రామానికి చెందిన సాయిల్ల కొమురయ్య ఇటీవల మరణించినందున అతని కుటుంబ సభ్యులకు పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి సొసైటీ తరఫున పదిహేను15,000 (పదిహేను వేల రూపాయల) ఆర్థిక సహాయం అందచేశారు.

ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ లంబు రాజిరెడ్డి , సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు



శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 21/ అక్షరం న్యూస్..

కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి, ఎస్సై కొత్తపెల్లి రవి ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం కేశవపట్నం లో శనివారం వాహనాల తనిఖీలు పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైని ఎస్సై సుమన్ రెడ్డి మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్,మద్యం సేవించి వాహనాలు నడిపినా,ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా,వాహన అనుమతి పత్రాలు,లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అహరోత్సవం పై అవగాహన



శంకరపట్నం/కరీంనగర్ /డిసెంబర్ 21/అక్షరం న్యూస్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అహరోత్సవం పై విద్యార్థులకు,విద్యార్థిని తల్లిదండ్రులతో కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ ను ఆదేశించింది. శంకరపట్నం మండలం తాడికల్ జడ్పీహెచ్ఎస్ లో శనివారం మండల విద్యాధికారి,హెచ్ఎం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆహారోత్సవం నిర్వహించారు.విద్యార్థులు సర్వపిండి,గుడాలు,సిరా, మలిదముద్దలు,చేపల పులుసు,హల్వా కేక్ ,అటుకుల పోపు, పులిహోర, పల్లి పట్టీలు,గారెలు,బెల్లం స్వీట్,సేమియా పాయసం తదితర వంటకాలు చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని దశలో పిల్లలకు పోషకాహారం అందించడంతో ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని పండ్లు,కూరగాయల్లో ఉండే పోషకాలపై విద్యార్థినుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.తల్లిదండ్రులు సాధ్యమైనంత వరకు పండ్లతో పాటు కూరగాయలు ఆకుకూరల మొక్కలు నాటాలని మందులేని కూరగాయలను పండించడంతో పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఏపీ చైర్మన్ మాధవి,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



–మంజూరికి కృషిచేసిన కౌన్సిలర్ కల్లూరి రాజు కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)బీ సిరిసిల్ల పట్టణం వెంకంపేటలోని 36వ వార్డులో లబ్ధిదారులు జి. శ్రావణి, మరియు ఆర్. రాజలింగం లకు సీఎం ఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావుకు చెక్కు మంజూరికి కృషి చేసిన కౌన్సిలర్ కల్లూరి రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, ఎర్రం బస్సు మల్లయ్య స్వామి, ఎర్రం మల్లయ్య, కళ్లెపెల్లి రమేష్, కొక్కుల నర్సయ్య, సిరిగిరి శేఖర్, గాజెంగి అశోక్, కొండి రాజు తదితరులు పాల్గొన్నారు.




# కోహీర్‌ను మున్సిపాలిటీగా మారుస్తే ఉపాధి కరువు

**కోహీర్ మాజీ ఎంపీటీసీ (4) నాగరిగారి అనితలి లిసంపత్‌కుమార్‌లి**



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహిర్ / డిసెంబర్ 21 /అక్షరం న్యూస్

కోహీర్ మండల కేంద్రమైన కోహీర్‌ను అర్ధాంతరంగా మున్సిపాలిటీగా మారిస్తే మండల కేంద్రమైన కోహీర్‌లో ఉన్న 800 మంది నిరుపేదలకు ఉపాధి హామీ పని లేకుండా పోతుందని కోహీర్ గ్రామ మాజీ ఎంపీటీసీ (4) నాగరిగారి అనిత సంపత్‌కుమార్ అన్నారు. కోహీర్ గ్రామస్తులు అభిప్రాయ సేకరణ లేకుండానే ప్రభుత్వం కోహీర్ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రకటించడం సమంజసం కాదన్నారు. కొందరు స్వార్థం కోసం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వం దానిని అంగీకరించి మునిసిపాలిటీగా ప్రకటించడం సరికాదన్నారు. ప్రస్తుతం కోహీర్‌లో నూటికి 90 శాతం మంది బీపీఎల్ కుటుంబాలు (రోజు కూలి చేసుకొనే కుటుంబాలు) ఉన్నాయన్నారు. అకస్మాత్తుగా కోహీర్‌ను మున్సిపాలిటీగా మారిస్తే నిరుపేదలకు ఉపాధి హామీ పని దొరకపోవడమే కాకుండా ఎన్ఆర్ఇజిఎస్ బడ్జెట్ రాక ప్రజలు ఉపాది కోల్పోయి ఇంటి పన్ను, నీటి పన్ను, రిజిస్ట్రేషన్ చార్జీలు తదితర చార్జీలు పెరిగితయన్నారు. చార్జీలు పెరిగితే నిరుపేదలు వాటిని కట్టుకోలేని పరిస్థితి ఉంటుంది. చిరు వ్యాపారులకు కమర్షియల్ టాక్సెస్ పెరిగి ఇబ్బంది ఉంటుందన్నారు. అదే కాకుండా కోహీర్ సమీపంలో ఎలాంటి పరిశ్రమలు లేవు కనుక కోహీకు సిఎస్ఆర్ నిధులు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. కనుక ప్రభుత్వం పునర్:ఆలోచన చేసి కోహీర్‌ను మేజర్ గ్రామపంచాయతీగానే కొనసాగించాలని కోహిర్ ప్రాంతం మొత్తం వ్యవసాయంపై ఆధారపడి ఉంది అన్నారు

నూతన గృహం నిర్మాణం పర్మిషన్ నిమిత్తం 65,000 వెయ్యిల నుండి 1,5,0000 వెయ్యిల రూపాయలతో పాటు,, ఇంటి పన్ను రుసుము 4 రేట్లు పెరగడం,, రిజిస్ట్రేషన్ చార్జీలు 4 రేట్లు పేరగడం,, ప్రతినెలా నల్ల నీరు బిల్లు కట్టడం,, చిరు వ్యాపారులపై అధికంగా కమర్షియల్ టాక్సీల భారం పడి చెల్లించక వ్యాపారాలు మానుకొని ఆర్థికంగా ఇబ్బంది పడే పరిస్థితులు ఏర్పడతాయి కనుక కోహిర్ మున్సిపాలిటీగా మార్చే ముందు ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని ప్రభుత్వం పునరాలొచ్చేనా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అరూష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 21 /అక్షరం న్యూస్

ముంగి ఎక్స్ రోడ్ ఎస్ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో న్యాల్కల్ మండలం మిరజాపుర్ గ్రామా మాజీ సర్పంచ్ మల్ల రెడ్డి కుమారుడు ఆరుష్ మొదటి పుటిన రోజు వేడుకలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ ఛైర్మెన్ మహమ్మద్ తన్వీర్ వారితో పటు నర్సింగా రెడ్డి మాజీ సర్పంచ్ అమీర్ యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా జర్నల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి నవీద్ తదితరులు ఉన్నారు.

## ఝరాసంగం రహదారి విస్తరించాలని మంత్రి కి వినతి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 21 /అక్షరం న్యూస్

ఝరాసంగంలో ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు శనివారం రాష్ట్ర రహదారుల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వినతి పత్రం అందజేశారు మండల కేంద్రమైన ఝరాసంగంలో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ప్రధాన దేవాలయం ఉండడం,నిమ్జ్ ప్రాజెక్టు ఏర్పాటు అవుతుండడం వల్ల ఇట్టి రోడ్డుపై నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు వస్తూపోతూ ఉంటాయి కనుక అట్టి రోడ్డును బాగు చేయాలని గత ప్రభుత్వంలో 5కోట్ల రూపాయల వరకు మంజూరు చేశామని ,ప్రస్తుతం రోడ్డు అనుకూలంగా లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ,మరిన్ని నిధులను మంజూరు చేయాలని అంతేకాకుండా రోడ్డు పక్కల ఉన్న విద్యుత్ స్తంభాలతో కూడా ఇబ్బందికరంగా ఉందని రోడ్డును విస్తరించి అనుకూలమైన ప్రధాన రహదారిగా మార్చాలని ఎమ్మెల్యే, మంత్రి కి వినతిపత్రం అందజేశారు.

## మంత్రి వర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలి

**- కోళ్ళ శివ మాదిగ జాతీయ ప్రధాన కార్యదర్శి**



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 21 /అక్షరం న్యూస్

ఎంఆర్పిఎస్ జహీరాబాద్ నియోజకవర్గ బాద్యులు అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశనికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కోళ్ళ శివ మాదిగ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ.... మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో మాదిగలకు అదనంగా రెండు మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అట్లాగే ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఈ నిర్లక్ష్యాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తా ఉన్నాం. వర్గీకరణ చేయకపోవడం వలన మాదిగ మాదిగ ఉపకులాలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నాయని ఈ విషయం ప్రభుత్వానికి తెలిసిన నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడాన్ని ఆక్షేపిస్తున్నాం వర్గీకరణ వ్యతిరేకులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం అండదండలు అందిస్తూ వర్గీకరణ జరగకుండా కాలయాపన చేయడానికి పూనుకోవడాన్ని మానుకోవాలని హెచ్చరిస్తున్నాం .

వచ్చే సంవత్సరం జనవరి 27 లోపు ఎస్సీ వర్గీకరణ మీద ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకోకపోతే 1000 గొంతులు లక్ష డప్పులతో ట్యాంకుబండు మీద మాదిగల కవార్దు నిర్వహిస్తామని అంతలోపు వర్గీకరణ అమలు చేస్తే ఆ డబ్బులు ప్రభుత్వానికి కృతజ్ఞతతో ఉంటాయని వర్గీకరణ అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అట్లాగే వర్గీకరణ వ్యతిరేకులకు అది చావు డబ్బుగా మారుతుందని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ సమావేశంలో బుచ్చేంద్ర జిల్లా అధ్యక్షులు, పెద్ద గీత మాదిగ రాష్ట్ర మహిళా నాయకురాలు, కవిత మాదిగ మహిళా అధ్యక్షులు, పల్లవి మహాజన జిల్లా అధ్యక్షులు మహాజన సోషలిస్ట్ పార్టీ, ఉల్లాస్, రవికుమార్, మహేష్, మైకల్, జైరాజ్, బబ్లు, మనోజ్, చింటు, సంజీవ్, సుదీష్, సుకుమార్, స్వరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 21 /అక్షరం న్యూస్

సీఎంఆర్ఎఫ్ చెక్కును తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఆదేశాల మేరకు న్యాల్కల్ మండలం ముర్తుజాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్.హనీఫ్ మియా రూ.60,000 /- సీఎంఆర్ఎఫ్ చెక్కును న్యాల్కల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్ అందించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల కోసం ఇందిరా గాంధీ విశేష కృషి

సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 21 /అక్షరం న్యూస్

భారత మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఆనాడు బ్యాంకులు జాతీయం, ఇరవై సూత్రాల అమలు, ఇందిరమ్మ ఇళ్ళు వంటి అనేక పథకాలను అమలు చేసారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు నేను ఇందిరా గాంధీని అభిమానించే వ్యక్తి అని మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పుష్ప 2 సినిమాకు వద్దనడంతో యువతి ఆత్మహత్యాయత్నం

పుష్ప 2 సినిమాకి వెళదాం అంటే బాయ్ ఫ్రెండ్ వద్దనడంతో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని

వారణాసిలో ఈ ఘటన జరుగగా.. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో కంటే నార్త్‌లోనే ఈ సినిమాని చూడటానికి జనాలు ఎక్కువగా క్యూ కడుతున్నారు. అయితే ఈ సినిమా చూడటానికి తన ప్రియుడు నిరాకరించాడన్న కారణంతో ఒక యువతి సుసైడ్ చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బనారస్ హిందూ యూనివర్శిటీ అనుబంధ కళాశాలలో చదువుతున్న 22 ఏండ్ల యువతి తన ప్రియుడితో కలిసి ట్రిప్? కోసం వారణాసి వెళ్లింది. ఇద్దరు కలిసి ఒక హెూటల్‌లో దిగిన అనంతరం.. తనను పుష్ప 2 సినిమాకి తీసుకువెళ్లమని బాయ్ ఫ్రెండ్ కోరింది. అయితే ప్రియురాలి కోరికను అతడు నిరాకరించడంతో మనస్తాపం చెందిన యువతి.. హెూటల్ మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఘటనపై పోలీసులు ప్రియుడిని అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.

## పెద్ద సినిమాకు పైరసీ కష్టాలు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1500 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఈ క్రమంలోనే చిత్రయూనిట్‌కి భారీ షాక్ తగిలింది. ఈ సినిమా ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. సైబర్ నేరగాళ్లు పుష్ప 2 ది రూల్ మొత్తం సినిమా ప్రింట్ రూపంలో ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. దీంతో మూవీ ఈ విధంగా లీక్ కావడం వల్ల కలెక్షన్లపై దారుణంగా దెబ్బ పడే ఛాన్స్ ఉంది. మరోవైపు చిత్రయూనిట్ కూడా ఈ విషయంను సీరియస్‌గా తీసుకోవడమే కాకుండా.. సైబర్ వింగ్‌ను కలిసినట్లు తెలుస్తుంది. దీనిపై కంప్లయింట్ ఇవ్వడంతో పాటు సినిమాను ఆన్‌లైన్ నుంచి తొలగించేందుకు చర్యలు చేపడుతుంది.

## చివరకు మిగిలేది అదే : అనన్యపాండే



'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే.. కొత్త సంవత్సరానికి బాధ్యతగా స్వాగతం పలుకుతూ తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'ఈ ఏడాది చాలా ప్రేమను పొందాను. తనను ప్రేమించే చాలామంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. రాబోవు ఏడాది ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలి. ముఖ్యంగా నాతోపాటు అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలి. ఎందుకంటే చివరకు మిగిలేది అదే..' అంటూ కాస్తంత నిర్వేదం, ఇంకాస్త వైరాగ్యాన్ని తన పోస్ట్‌లో పొందుపరచింది అనన్య పాండే. ఇదిలావుంటే.. ఆదిత్యరాయ్ కపూర్‌తో విడిపోయిన ఈ అందాలభామ ప్రస్తుతం వాకర్ బ్లాంకో అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అనంత్ అంబానీ జంతు సంరక్షణ కేంద్రమైన 'వంతారా'లో వాకర్ బ్లాంకో కీలకమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. వారిద్దరి ఇన్‌స్టా పోస్టులు కూ డా ఈ పుకార్లకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# చిత్రోదయం

## నేను సోలోగా వచ్చి నాలుగేళ్లు అవుతోంది.. : రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు.



అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.

## న్యాయ పోరాటంలో అనుమప పరమేశ్వర్

మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా




సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టైన్మెంట్స్.

# క్రీడోదయం

## గత రెండు రోజులుగా తనకేం తోచడం లేదు

### అశ్విన్ భార్య ఎమోషనల్ పోస్ట్

టీమిండియా ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ బ్రిస్బేన్ టెస్ట్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా, టెస్టుల్లో అశ్విన్ కీలక బౌలర్‌గా మారిన సంగతి తెలిసిందే. అయితే, అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత అంతా షాక్ అయ్యారు. గబ్బా టెస్టు తర్వాత రోహిత్‌శర్మతో కలిసి అశ్విన్ మీడియాతో మాట్లాడాడు. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నట్లు షాకిచ్చిన సంగతి తెలిసిందే. అయితే, అశ్విన్ ఇలాంటి షాకింగ్ నిర్ణయం ఎందుకు తీసుకున్నాడు? అంటూ చాలామంది సోషల్ మీడియాలో ప్రశ్నలు గుప్పిస్తున్నారు. ఇదే క్రమంలో రవిచంద్రన్



అశ్విన్ భార్య ప్రీతి నారాయణన్ సోషల్ మీడియా వేదికగా ఓ కీలక స్టేట్‌మెంట్‌తో షాక్ ఇచ్చారు. ఇన్ స్టా వేదికగా పోస్ట్ చేసిన ఆమె, 'గత రెండు రోజులుగా నాకేం తోచడం లేదు. ఏం చెప్పాలో అర్థ కావడం లేదు. నా లైఫ్ పార్టనర్ గురించి చెప్పాలా, నాకు ఇష్టమైన క్రికెటర్ గురించి మాట్లాడాలా? అసలు ఏం అర్థం కావడం లేదు" అంటూ చెప్పుకొచ్చారు. కాగా, రిటైర్మెంట్ చేసిన తర్వాత భారత్‌కు తిరిగొచ్చిన అశ్విన్‌కు ఘనంగా స్వాగతం తెలిపింది. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా జట్లు సమంగా నిలిచాయి. తొలి టెస్ట్‌లో భారత్ గెలిస్తే, రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా గెలిచింది. మూడో టెస్ట్ డ్రాగా ముగిసింది. దీంతో డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్ట్ జరగనుంది.

## ఇద్దరు వైస్ కెప్టెన్లను నియమించిన ఆస్ట్రేలియా..

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడు మ్యాచ్‌లు ముగిసినా ఇంకా టైగానే ఉంది. తొలి టెస్టులో భారత్ విజయం సాధించగా, రెండో టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించింది. కాగా, బ్రిస్బేన్‌లో జరిగిన మూడో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో జరగనున్న నాలుగో టెస్టుకు ఇరు జట్లు సన్నాహాలు ప్రారంభించాయి. ఇంతకు ముందు ఆస్ట్రేలియా జట్టులో ఇద్దరు ఆటగాళ్లకు చోటు కల్పించింది. ట్రావిస్ హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్ కూడా వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. అయితే, ఆస్ట్రేలియా చేసిన ఈ చర్య తర్వాత, నాల్గవ టెస్టులో హెడ్ ఆడటంపై మరోసారి ఉత్కంఠ నెలకొంది. గబ్బాలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ట్రావిస్ హెడ్ గాయపడిన సంగతి తెలిసిందే. ట్రావిస్ హెడ్‌కు గజ్జల్లో గాయమైంది. అయితే, హెడ్ తర్వాత అతని గాయం గురించి చెప్పిన విషయం తెలిసిందే. అతనికి కొంచెం వాపు కలిగి ఉంది. అయితే, అతను మెల్‌బోర్న్ టెస్టు ఆడటంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఇదిలా ఉంటే, గత రెండు టెస్టులకు ఆస్ట్రేలియా జట్టులో మార్పులు చేసి, హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్‌ను వైస్ కెప్టెన్‌గా చేయడంతో, ఈ విషయంపై ఉత్కంఠ మరింత పెరిగింది. ఒకవేళ హెడ్ ఫిట్‌గా ఉండి తదుపరి టెస్టు ఆడితే స్మిత్‌తో పాటు వైస్ కెప్టెన్‌గా ఉండరాదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, స్మిత్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. కాబట్టి, హెడ్ తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉండడు. అయితే, దీనికి సంబంధించి ఆస్ట్రేలియా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే, ఇదే జరిగితే టీమిండియా ఊపిరి పీల్చుకోవడం ఖాయం. ఈ సిరీస్‌లో టీమిండియాకు హెడ్ పెను ప్రమాదంగా మారింది. అతని వికెట్ తీయడం భారత బౌలర్లకు కష్టంగా మారింది. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు ట్రావిస్ హెడ్. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో అతని బ్యాట్ నుంచి పరుగులు వర్షం కురుస్తోంది. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఫ్లాప్ అయిన అతను రెండో ఇన్నింగ్స్‌లో 89 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో హెడ్ 141 బంతుల్లో 140 పరుగులు చేశాడు.

# ఓల్డ్ కర్నూల్ రోడ్డుకు మరమ్మతులు చేయాలి : కొంపల్లి జగదీష్

**రోడ్డు దుస్థితితో నిత్యం ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు**

**సమస్య పరిష్కరించాలని కోరిన నవ యువ యూత్ క్లబ్ సభ్యులు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ : మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఓల్డ్ కర్నూల్ రోడ్డు గుంతలమయంగా మారింది అన్ని నవ యువ యూత్ క్లబ్ సభ్యులు ఏర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీష్ అన్నారు.

నిత్యం ప్రయాణాలు చేసే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ రహదారిపై గుంతల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం తాజాగా జరిగిన ఘటనలో కాటన్ లోడ్ ఉన్న ఆటో రహదారి మీదున్న గుంతను తప్పించుకోలేక పాల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. క్రేన్ సాయంతో ఆటోను పైకి లేపారు ఈ రహదారిపై ఇలాంటి ప్రమాదాలు వరుసగా జరుగుతున్నా, అధికారులు సమస్యను పరిగణనలోకి తీసుకోకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. గతంలో కూడా ఒక వ్యక్తి తీవ్రమైన ప్రమాదానికి గురై మృత్యువుకు దగ్గరగా చేరాడు. రాత్రి సమయాల్లో వీధిదీపాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు మరింతగా పెరిగిపోతున్నాయి. ప్రజలు, వాహనదారులు స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారిని సరిదిద్దాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కానీ, నిధుల లేమి అనే సాకుతో సమస్యను కొట్టివేస్తున్నట్లు ఈ విషయం పై ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బీజేఎంసీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రత్యేకంగా కృషి - కమిషనర్ శరత్ చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పి అండ్ టీ కాలనీ, ఎనిమిదవ డివిజన్ భవానీ కాలనీ, 18 వ డివిజన్ అభ్యుదయ నగర్ కాలనీలలో సర్వే ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ.. ఎలాంటి తప్పులు లేకుండా వివరాల నమోదును చేపట్టాలన్నారు.

# ఓల్డ్ కర్నూల్ రోడ్డుకు మరమ్మతులు చేయాలి

**రోడ్డు దుస్థితితో నిత్యం ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్లోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఓల్డ్ కర్నూల్ రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ప్రయాణాలు చేసే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారిపై గుంతల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం తాజాగా జరిగిన ఘటనలో కాటన్ లోడ్ ఉన్న ఆటో రహదారి మీదున్న గుంతను తప్పించుకోలేక పాల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. క్రేన్ సాయంతో ఆటోను పైకి లేపారు ఈ రహదారిపై ఇలాంటి ప్రమాదాలు వరుసగా జరుగుతున్నా, అధికారులు సమస్యను పరిగణనలోకి తీసుకోకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. గతంలో కూడా ఒక వ్యక్తి తీవ్రమైన ప్రమాదానికి గురై మృత్యువుకు దగ్గరగా చేరాడు. రాత్రి సమయాల్లో వీధిదీపాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు మరింతగా పెరిగిపోతున్నాయి. ప్రజలు, వాహనదారులు స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారిని సరిదిద్దాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కానీ, నిధుల లేమి అనే సాకుతో సమస్యను కొట్టివేస్తున్నట్లు ఈ విషయం పై ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మై హెూమ్ అవతార్, విసినియా ప్రాంతం నుంచి ఆర్ ఎంసీ ప్లాంట్ ను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోనీ మై హెూమ్ అవతార్, హాల్ మార్క్ విసినియ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఆర్ఎంసి ప్లాంట్ ను తొలగించాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ను కాలనీవాసులు కోరారు. ఈ మేరకు వారు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. ఈ ప్లాంట్ కారణంగా స్థానికంగా ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురికావడమే కాకుండా ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విషయంపై గతంలో సైతం అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అయినా అధికారులు స్పందించడం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే పిసిసి శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో చర్చించారు. సోమవారం వరకు పిసిబి వారు ప్లాంటును క్లోజ్ చేసేలా ఆర్డర్లు ఇవ్వాలని అన్నారు. అయినా అధికారులు చర్యలు తీసుకోకపోతే తానే స్వయంగా వచ్చి బాధితులకు అండగా ఉండి పోరాడుతానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, తలారి మల్లేష్, ఆర్. నర్సింహా, శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**స్వచ్ఛత శ్రమధాన్‌లో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**





రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ : పరిసరాల పరిశుభ్రతను స్వచ్ఛందంగా బాధ్యతగా తీసుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఐసిఏఆర్, ఎన్ ఏ ఏ ఆర్ఎం రాజేంద్రనగర్ లో నిర్వహించిన స్వచ్ఛత శ్రమదాన్ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి వారం కనీసం రెండు గంటలపాటు కాలనీ పరిశుభ్రతకు పనిచేయాలని సూచించారు. స్వచ్ఛంద బాధ్యత తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం శు భ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డి, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒబామాకు నచ్చిన భారతీయ సినిమా అదే..?



అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అనంతరం ప్రజలతో మమేకం అవ్వడానికి సోషల్ మీడియాలో గడుపుతుంటాడు. అయితే ఒబామా అప్పుడప్పుడు తన ఇష్టాలను నెటిజన్లతో పంచుకుంటాడు. ఈ క్రమంలోనే 2024 ఇయర్ ముగుస్తున్న నేపథ్యంలో తనకి ఈ ఏడాది నచ్చిన కొన్ని సినిమాలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. ఇందులో ఒక భారతీయ చిత్రం ఉండడం కూడా విశేషం. ఇంతకీ ఆ సినిమా పేరు. ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్. భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ముంబయి నర్సింగ్ హెూమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన ఈ చిత్రం రీసెంట్‌గా 82వ గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సినిమాపై ప్రశంసలు కురిపించాడు. అంతేగాకుండా.. తనకు 2024లో నచ్చిన సినిమాలలో 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం మొదటి స్థానంలో ఉంటుందని తెలిపాడు.

# నేను చాలా రఫ్ : ఐశ్వర్యశర్మ



'మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనేం పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా 'డ్రింకర్ సాయి' నా తొలి సినిమా' అని తెలిపింది ఐశ్వర్యశర్మ. 'డ్రింకర్ సాయి' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ . 'ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.' అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609